# జనం రిపోర్టర్

జ జనం
జన శ్రేయస్సే మా బాధ్యత

తెలుగు దినపత్రిక



విలేకరులు కావలెను.

Janam Reporter

ఆంధ్ర, తెలంగాణలో వెలువడుతున్న జనం రిపోర్టర్ దినపత్రికకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల రిపోర్టర్స్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. తెలుగు భాషపై అవగాహన, వార్తలు వ్రాయగల సత్తా ఉన్న కొత్త వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

మరిన్ని వివరములకు: www.janamreporter.com

9398156948



సంపుటి: 01 | సంచిక: 176 | ఎడిటర్: మార్పు సాయికుమార్ | శనివారం, 19 అక్టోబర్, 2024 | పేజీలు 08 | వెల రూ: 05/-

Published From Kurnool : Circulated at 'Kurnool Srikakulam, VishakaPatanam, Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kadapa, Anantapuram, Hyderabad


## కొత్త సీజేఐగా సంజీవ్ ఖన్నా?

- జస్టిస్ సంజీవ్ ఖన్నాకు రెండు దశాబ్దాల జుడిషియల్ అనుభవం
- మరో నెల రోజుల్లో కొత్త చీఫ్ జస్టిస్ రాబోతున్నారు.
- నవంబర్ 10, 2024న ముగియనున్న ప్రస్తుత సిజెఐ జస్టిస్ చంద్రచూడ్ పదవీ కాలం
- తదుపరి సీజేఐగా సీనియర్ జడ్జి అయిన జస్టిస్ సంజీవ ఖన్నా పేరుని కేంద్రానికి సూచించిన డివై చంద్రచూడ్



## ఈ రాష్ట్రాల్లో త్వరలో గవర్నర్ల బదిలీలు

- అక్టోబర్, నవంబర్ నెలల్లో పలు రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల గవర్నర్లను బదిలీ చేసే అవకాశం
- మూడు నుంచి ఐదు సంవత్సరాలకు పైగా పనిచేస్తున్న రాష్ట్రాల గవర్నర్‌లను బదిలీలు చేయాలని నిర్ణయం
- ముఖ్యంగా ఉత్తరప్రదేశ్, కేరళ, జమ్మూ కాశ్మీర్, కేంద్ర పాలిత ప్రాంతాలల్లో గవర్నర్లు, లెఫ్టినెంట్ గవర్నర్లు మారే అవకాశం





## వైసీపీ నాయకులను వేధించడమే ప్రభుత్వం పనిగా పెట్టుకుంది

- సమస్యల నుంచి తప్పుకోవడానికే వైసీపీ నాయకులపై అక్రమ కేసులు
- వైసీపీ నాయకులు స్వేచ్ఛగా తిరుగకుండా ఆటంకాలు కలిగిస్తున్నారు
- ప్రభుత్వం వైసీపీ నాయకులు ఏం చేసినా వైసీపీ నాయకులు బెదిరిపోరు
- కళ్లు మూసుకుని, తెరుచుకునే లోగా ఎన్నికలు వస్తాయని గుర్తించుకోవాలి
- వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి

**అమరావతి**


మంగళగిరిలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడి ఘటనలో వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి పోలీసుల విచారణకు హాజరయ్యారు. మంగళగిరి పోలీస్ స్టేషన్‌లో ఆయనను పోలీసులు విచారించారు. ఆ తర్వాత పోలీసుల దర్యాప్తు, టీడీపీ కార్యాలయం దాడి ఘటనపై సజ్జల సంచలన వ్యాఖ్యలు చేశారు. టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో తమ పార్టీ నేతలను పోలీసులు వేధిస్తున్నారన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక ప్రజల సంక్షేమం, పరిపాలన గురించి వదిలేశారన్నారు. వైసీపీ నాయకులను వేధించడమే ప్రభుత్వం పనిగా పెట్టుకుందని సజ్జల రామకృష్ణారెడ్డి ఆరోపించారు. వైసీపీ నేతలను - మిగతా 3లో

# టీడీపీ ఆఫీసులో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీల సమావేశం

- సీఎం చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు
- మద్యం వ్యాపారాల్లో జోక్యం వద్దని వార్నింగ్
- వ్యాపారాల్లోకి వెళ్లి పార్టీ ప్రతిష్టను దెబ్బతీయొద్దంటూ స్వీట్ వార్నింగ్



"కొత్తగా మద్యం, ఇసుక పాలసీలు తీసుకువచ్చాం. మీ అందరినీ నేను ఒకటే కోరుతున్నా. ప్రజలు మనల్ని అనుమానించే పరిస్థితి వస్తే పార్టీ ఇమేజీకి, మనకు ఇబ్బందులు వస్తాయి. ఉదాహరణకు మాగుంట కుటుంబం. వారు వారసత్వంగా లిక్కర్ వ్యాపారంలో ఉన్నారు. అలాంటి వారు ఓకే. ముందు నుంచి లిక్కర్ వ్యాపారం చేసుకునేవారు పర్లేదు. అలా కాకుండా కొత్తగా ఈ వ్యాపారంలోకి రావాలనుకుంటే మాత్రం పార్టీ ప్రతిష్ఠ పోతుంది. ఆ విషయంలో నేను చాలా స్పష్టంగా ఉన్నా. ఇప్పటికే ఒకట్రెండు సార్లు చెప్పాను. ఈ విషయంలో చాలా క్రమశిక్షణతో ఉండాలి. మొన్నటి ఎన్నికల్లో చూశారు. అవతలి వాళ్లు బస్తాలు బస్తాలు డబ్బులు ఖర్చుపెట్టారు. ఓట్లేశారా? ఫీల్ గుడ్ ఫ్యాక్టర్ లేకపోతే, మనమీద నమ్మకం లేకపోతే డబ్బులతో ఏ ఎన్నికలూ జరగవు. ఈ విషయాన్ని అందరూ గుర్తుపెట్టుకోండి" అంటూ సీఎం చంద్రబాబు నాయుడు హెచ్చరించారు.



## తీరం దాటిన వాయుగండం

- తమిళనాడు, కర్ణాటకలో జోరు వానలు
- నెల్లూరు జిల్లా తడ వద్ద తీరందాటిన వాయుగుండం అల్పపీడనంగా కొనసాగుతోంది.
- దక్షిణ కోస్తా రాయలసీమ, ఉత్తర తమిళనాడులో భారీ వర్షాలు
- 55 కిలోమీటర్ల వేగంతో గాలులు
- దాదాపు 22 కిలోమీటర్ల వేగంతో వాయుగుండం తీరం దాటింది

## ఏపీలో రిపోర్టు చేసిన నలుగురు ఐఏఎస్ అధికారులు

- ఏపీకి కేటాయించినా ఇంకా తెలంగాణలోనే కొనసాగుతున్న ఐఏఎస్ లు
- ఏపీకి వెళ్లాలంటూ ఇటీవల డీవోపీటీ ఆదేశాలు
- క్యాట్ లోనూ, తెలంగాణ హైకోర్టులోనూ ఐఏఎస్ లకు నిరాశ
- నిన్న సాయంత్రం తెలంగాణ నుంచి రిలీవ్ అయిన అధికారులు
- నేడు ఏపీ సీఎస్ కు రిపోర్టు చేసిన రొనాల్డ్ రాస్, ఆమ్రపాలి, వాకాటి కరుణ, వాణీ ప్రసాద్



## తమిళనాడు స్థిరాభివృద్ధికి ఎంజీఆర్ బలమైన పునాది

- నేను ఆరాధించే గొప్ప నాయకుడు ఎంజీఆర్
- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- నేడు అన్నాడీఎంకే 53వ వార్షికోత్సవం
- ఈ సందర్భంగా 'ఎక్స్' వేదికగా పార్టీ శ్రేణులకు పవన్ శుభాకాంక్షలు
- మరోసారి ఎంజీఆర్‌పై తన అభిమానాన్ని చాటుకున్న జనసేనాని
- ఎంజీఆర్ పేదల అభ్యున్నతికి కట్టుబడ్డ మహానేత అంటూ పవన్ ప్రశంస



**అమరావతి**

తమిళనాడు సుస్థిరాభివృద్ధికి ఎంజీ రామచంద్రన్(ఎంజీఆర్) గొప్ప పునాది వేశారని ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. అన్నాడీఎంకే పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ట్విట్టర్ వేదిక ద్వారా జనసేన తరఫున శుభాకాంక్షలు తెలిపారు. ఎంజీఆర్ పార్టీని స్థాపించి పేదలు, అన్నార్థులకు సాయం చేశారని, ఆయన పాలనలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమాన్ని ముందుకు తీసుకెళ్లారని ప్రశంసించారు. ప్రజల అవసరాలను గుర్తించడంతో పాటు భావితరాల బాగు కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారని వెల్లడించారు. ప్రజలకు సేవ చేయడంలో ఎంజీఆర్ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకున్నానని అన్నారు. ఎంజీఆర్ వారసత్వాన్ని జయలలిత విజయవంతంగా కొనసాగించారని తెలిపారు. తమిళనాడు ప్రజలకు సేవ చేయడం, ఎంజీఆర్ ఆశయాలను నెరవేర్చడం, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం , రాష్ట్రాన్ని అభివృద్ధి , సంక్షేమంలో ఉన్నత శిఖరాల వైపు పార్టీని నడిపించాలని కోరారు. తమిళ భాష, సంస్కృతి పట్ల - మిగతా 3లో



## అమెరికాలో ఐటీ సినర్జీ సదస్సుకు మంత్రి నారా లోకేశ్

- అమెరికా పర్యటనకు వెళుతున్న మంత్రి లోకేశ్
- ఈ నెల 25న శాన్ ఫ్రాన్సిస్కోలో ఐటీ సదస్సు
- లోకేశ్ వెంట అమెరికా వెళుతున్న ఉన్నతాధికారుల బృందం

**అమరావతి**

ఏపీ ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్య శాఖ మంత్రి నారా లోకేశ్ అమెరికా పర్యటనకు వెళుతున్నారు. ఈ నెల 25న శాన్ ఫ్రాన్సిస్కో నగరంలో - మిగతా 3లో

# సంక్షేమ పథకాలన్నీ నిర్వీర్యం



- కూటమి ప్రభుత్వంలో పోలీసులు దొంగ కేసులకే పరిమితం
- నియోజకవర్గానికో 10 పేకాట క్లబ్బులు
- దేశంలో అత్యంత బలమైన పార్టీగా వైస్సార్‌సీపీ తయారవ్వాలి
- వైఎస్సార్‌సీపీ వర్క్‌షాపులో ఆ పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డి
- నాలుగు నెలల్లో ఇంతటి అధ్వాన్నమైన పాలన ఎప్పుడూ చూసి ఉండం
- మనం చేసిన మంచి పనులను ప్రజలు గుర్తిస్తారు
- అధికారం ఈరోజు ఉండొచ్చు.. లేకపోవచ్చు. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయత ఉండాలి

**అమరావతి**

దేశంలోనే అత్యంత బలమైన పార్టీగా వైఎస్సార్‌సీపీ తయారవ్వాలని ఆ పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షులు, అనుబంధ సంఘాల నేతలతో గురువారం నిర్వహించిన వర్క్‌షాపులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. నాలుగు నెలల్లో ఇంతటి అధ్వాన్నమైన పాలన ఎప్పుడూ చూసి ఉండమని వైయస్‌ఆర్‌సీపీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ఇలాంటి - మిగతా 3లో

# భోధనా ఫీజులు, ఉపకార వేతనాలను విడుదల చేయాలి: కుతుబ్

**అమరచింత/ ఆత్మకూర్ వనపర్తి జిల్లా అక్టోబర్ 18 జనం రిపోర్టర్** పెండింగ్ లో ఉన్న బోధనా ఫీజులు, ఉపకార వేతనాలను వెంటనే విడుదల చేయాలని ఏ ఐ వై ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి కుతుబ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆత్మకూర్ గాంధీ చౌరస్తాలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2021 నుంచి 2024 వరకు మూడేళ్ల బకాయి రూ. 7700 కోట్లు చెల్లించవలసి ఉందన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం బోధనా ఫీజులు ఉపకార వేతనాల చెల్లింపు విధానం తెచ్చిందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు విడుదల చేయటం లేదన్నారు. రాష్ట్రంలో ఇంటర్లో 1400 కాలేజీల్లో 9 లక్షల మంది విద్యార్థులు 944 డిగ్రీ కాలేజీల్లో ఆరు లక్షల మంది విద్యార్థులు 262 ఇంజనీరింగ్ కాలేజీల్లో లక్ష ఇరవై వేల మంది 200 పీజీ కాలేజీల్లో 20వేల మంది విద్యార్థులు చదువుతున్నారన్నారు. బోధనా విధులను చెల్లించకపోవడం తో యాజమాన్యాలు విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయన్నారు. మానసిక వేదనతో వారు చదువుకోలేకపోతున్నారన్నారు. ముఖ్యమంత్రి వెంటనే స్పందించి బోధన ఫీజు ఉపకార వేతనం బకాయిలను వెంటనే విడుదల చేయాలని లేదంటే విద్యార్థుల సమీకరించి పోరాటం చేస్తామని హెచ్చరించారు. నాయకులు ఎస్ శేఖర్, రవికుమార్, ఎండి వసీం తదితరులు పాల్గొన్నారు.




# రియంబర్స్మెంట్ ను వెంటనే విడుదల చేయాలి

**– ఏబీవీపీ, చొప్పదండి శాఖ**




**చొప్పదండి,జనం రిపోర్టర్,అక్టోబర్ 18** ఏబీవీపీ చొప్పదండి నగర శాఖ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా నగర కార్యదర్శి వరుణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్,స్కాలర్షిప్స్ విడుదల చేయాలని వరుణ్ అన్నారు. సంవత్సరాల తరబడి ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్స్ విడుదల చేయని కారణంగా దాదాపు 7,500 కోట్లకు పైగా పెండింగ్ లో ఉన్నాయని, నూతనంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావొస్తున్న పెండింగ్ బకాయిలను చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తూ పేద విద్యార్థుల జీవితాల పట్ల శాపంగా మారారని మండిపడ్డారు. పేద విద్యార్థులకు సంజీవని వంటి ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ పథకానికి తూట్లు పొడుస్తూ విద్యార్థుల హక్కు అయినటువంటి రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను విడుదల చేయకపోవడం అనేది పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే దిశగా ప్రభుత్వం కుట్ర చేస్తుంది అన్నారు. డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ పూర్తిచేసిన వేలమంది విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ రాని కారణంగా యాజమాన్యాలు ఫీజు రియంబర్స్మెంట్ చెల్లిస్తే కానీ సర్టిఫికెట్స్ ఇవ్వమంటూ విద్యార్థులను ఒత్తిడికి గురి చేస్తున్న ప్రభుత్వం కనీసం పట్టించుకోకపోవడం సిగ్గుచేటు. ఒకవైపు రియంబర్స్మెంటు బకాయిలు చెల్లిస్తే తప్ప మేము కళాశాలలో నడపలేని స్థితిలో ఉన్నామని ప్రైవేటు యాజమాన్యాలు మొర పెట్టుకుంటున్నారు. ఫీజు రియంబర్స్మెంట్ పైన ఆధారపడి నడిపిస్తున్న కళాశాలలు వందల సంఖ్యలో ఉన్నాయి, మధ్యలోనే కళాశాల యాజమాన్యాలు చేతులెత్తే పరిస్థితి కనిపిస్తుంది. ఇటు యాజమాన్యానికి అటు ప్రభుత్వానికి మధ్యలో బలవుతున్నది విద్యార్థులే. డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్ పూర్తి అయిన తర్వాత కూడా సర్టిఫికెట్స్ రాక ఒకవైపు ఉన్నత విద్యకు మరొకవైపు ఉద్యోగ అవకాశాలు వచ్చినా కూడా సర్టిఫికెట్స్ లేని కారణంగా విద్యార్థుల జీవితాలు అంధకారంలోకి నెట్టి వేయబడుతున్నాయి. ప్రభుత్వాలు మారుతున్న విద్య వ్యవస్థ తీరు మారడం లేదు విద్యార్థుల జీవితాలు బాగుపడటం లేదు. ఉన్న విద్యాలయాలను విద్యావ్యవస్థను పటిష్ట పర్చాల్సిన ప్రభుత్వమే విద్యను అంధకారంలోకి నెట్టి వేస్తూ నూతనంగా ఇంటర్నేషనల్ స్కూల్స్ అంటూ యూనివర్సిటీలు అంటూ కొత్త హామీలతో చేతులు దులుపుకుంటుంది తప్ప ఇచ్చిన హామీలు మాత్రం అమలు చేయడం లేదు. ప్రభుత్వానికి విద్యారంగం పట్ల ఉన్న చిత్తశుద్ధి ఏంటో విద్యారంగానికి కేటాయించిన బడ్జెట్ లోనే అవగతం అవుతుంది. సంవత్సరాల తరబడి అధికారులకు వినతి పత్రాలు ఇస్తున్న, అనేక కార్యక్రమాలు చేస్తున్న ప్రభుత్వానికి మాత్రం చీమకుట్టినట్టు కూడా లేదు. ప్రభుత్వం ఇచ్చేటటువంటి ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విద్యార్థుల యొక్క హక్కు అని జ్ఞప్తికి తెచ్చుకొని ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుంది అన్నారు. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులందరినీ కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపడతామని ఏబీవీపీ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి భీమానతిని వరుణ్ కార్యకర్తలు టౌన్ ఎస్ ఎఫ్ డి ఇన్చార్జ్ మునిగంటి వెంకటేష్ , టౌన్ హాస్టల్ ఇన్చార్జ్ అభినయ్,తదితరులు పాల్గొన్నారు.

# సుజాత విద్యా నికేతన్ ఉన్నత పాఠశాలలో గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే

**– ప్రిన్సిపాల్ శాంతారామ్ కర్ణ**




**హసన్ పర్తి మండలం అక్టోబర్ 18 జనం రిపోర్టర్** వరంగల్ నగర పరిధిలోని హసన్ పర్తి 66వ డివిజన్ లోని సుజాత విద్యా నికేతన్ ఉన్నత పాఠశాల యందు పర్యావరణ మిత్ర ఎన్జిసి యూనిట్ ఆధ్వర్యంలో గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే కార్యక్రమము నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారాం కర్ణ మాట్లాడుతూ మన పాఠశాల యందు పర్యావరణ మిత్ర యూనిట్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరము గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే నిర్వహించడం జరుగుతున్నదని మొట్టమొదటిగా గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే ని 2008 సంవత్సరంలో ప్రపంచవ్యాప్తంగా నిర్వహించడం జరిగినదని అప్పటినుండి సుమారు 120 మిలియన్ల పిల్లలు 70 దేశాలు ఈ హ్యాండ్ వాషింగ్ డే ప్రాముఖ్యతను గుర్తించి అంతర్జాతీయ సంస్థలను ఎన్జీవోలను పౌర సమాజాన్ని భాగస్వామ్యం చేసి పెద్దలు పిల్లలకు చేతుల పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడం జరుగుతున్నదని తెలిపినారు. ఈ సంవత్సరము ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవం అంశం పరిశుభ్రమైన చేతులు ఇప్పటికీ ఎందుకు ముఖ్యమైనవి అనే అంశంపై అవగాహన కార్యక్రమం మరియు ఈ చేతుల పరిశుభ్రము ఆరోగ్యానికి అత్యంత ముఖ్యమని అనేక సూక్ష్మజీవులు వ్యాధులను నివారించడంలో చేతులు కడుక్కోవడం పాత్ర గురించి అవగాహన కల్పిస్తున్నామని తెలిపినారు. ఇప్పటివరకు ఈ చేతుల పరిశుభ్రత కార్యక్రమం ద్వారా అతిసారం న్యూమోనియా శ్వాసకోశ వ్యాధులు నాలుగోవంతు తగ్గించడం డయేరియా 23 శాతం నుండి 40% జీర్ణకోశ వ్యాధులు 29 శాతం నుండి 57 శాతం మరియు జలుబు శ్వాస కోశ వ్యాధులు 16% నుండి 21 శాతం వరకు తగ్గించడం జరిగినది .మరియు నీటితో చేతులు కడుక్కోవడం పెద్ద సమస్యగా అనిపించకపోవచ్చు కానీ అపరిశుభ్రమైన చేతుల వలన వివిధ రకాల వ్యాధులు వ్యాపిస్తాయి . సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ సి డి సి ప్రకారము ప్రతి మూడు కేసులలో ఒక డయేరియా అనారోగ్యాలు మరియు ఐదు శ్వాస కోశ ఇన్ఫెక్షన్లకు ఒకటి ఈ చేతులు శుభ్రం చేసుకోవడం ద్వారా నివారించవచ్చునని తెలిపినారు. కోవిడ్ 19 సమయంలో చేతుల శుభ్రత ప్రాముఖ్యం ప్రపంచవ్యాప్తంగా తెలిసినదని ప్రతి గంటకు శానిటైజర్ ఉపయోగించి చేతులను శుభ్రం చేసుకోవడం జరిగినదని విద్యార్థులుగా మీరు ఈ డయేరియా శ్వాసకోశ వ్యాధుల నివారణకు భోజనానికి ముందు భోజనం తరువాత సబ్బుతో శుభ్రంగా చేతులను కడుక్కోవాలని మన పాఠశాల యందు ప్రతి సంవత్సరము ఈ గ్లోబల్ హ్యాండ్ వాష్ డే ను నిర్వహిస్తున్నామని తెలిపినారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల క్రాఫ్ట్ డ్రాయింగ్లతో చేతుల పరిశుభ్రత పై ప్రాజెక్టులు నిర్వహించడం జరిగినది .ఈ సందర్భంగా విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు డెటాల్ సబ్బు మరియు లిక్విడ్ తో చేతులను శుభ్రం చేసుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు జూపాక నాగరాజు, ఏ వెంకట్, వెంకటేశ్వర్లు, ప్రవీణ్, రాధాకుమారి, సబిహ బేగం,వై అరుణ, సిహెచ్ సంధ్య, జి సంధ్య,సుచిత్ర, సుధారాణి, ప్రవళిక,దేవిక, సరిత,భవాని, తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ, చైతన్య కాలనీల్లో కార్డెన్, సెర్చ్





జనం న్యూస్, నార్పల: మండల కేంద్రంలోని సిపిఐ కాలనీ, చైతన్య కాలనీల్లో సీఐ కౌలుట్లయ్య, స్థానిక ఎస్సై సాగర్, సింగనమల ఎస్సై లు కార్డెన్ సెర్చ్ ను గురువారం ఉదయం నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కార్డెన్ సెర్చ్ నిర్వహించినట్లు వారు తెలిపారు. కాలనీవాసులకు చైన్ స్నాచింగ్, దొంగతనాలపై అవగాహన కల్పించారు. ఎటువంటి రికార్డులు లేని 15 ద్విచక్ర వాహనాలను ఈ సందర్భంగా సీజ్ చేశారు. కార్యక్రమంలో స్థానిక పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# శివ ఆంజనేయ ప్రసాద్ గారి 3 మూడవ వర్ధంతి సందర్భంగా పేదలకు భోజనం పంపిణీ

**అక్టోబర్ 18 పొదిలి జనం రిపోర్టర్** ఈరోజు గుంటూరు వాస్తవ్యులు శ్రీమతి సీత గారి భర్త కీర్తిశేషులు స్వర్గీయులు శ్రీ శివ ఆంజనేయ ప్రసాద్ గారి మూడవ వర్ధంతి సందర్భంగా పొదిలి చిన్న బస్టాండ్ లోని పాత పంచాయతీ ఆఫీస్ ప్రక్కన ఉన్న ఒక ఏరియాలో మరియు పొదిలి కాలేజ్ రోడ్డులోని శ్రీపతి నగర్ లో నివసిస్తున్న పేదలకు దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భోజనం పంపిణీ ఏర్పాటు చేయడం జరిగింది ఈ భోజనాన్ని అందుకున్న నిరుపేదలు సీతా గారి కుటుంబం చల్లగా ఉండాలని మనస్ఫూర్తిగా దీవించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఫౌండర్ నరసింహ రావు మరియు సహాయ కార్యదర్శి జాజిల రాగమ్మ తదితరులు పాల్గొన్నారు




# షబ్బీర్ అలీ నీ మర్యాద పూర్వకంగా కలిసిన మదు కుమార్..

**రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి నియోజకవర్గం అక్టోబర్, 18, (జనం రిపోర్టర్)** తెలంగాణ ప్రభుత్వ ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనార్టీ శాఖల ప్రధాన సలహాదారులు షబ్బీర్ అలీ,ని మర్యాద పూర్వకంగా కలిసిన చందానగర్ డివిజన్ యువజన కాంగ్రెస్ పార్టీ నాయకుడు మధు కుమార్.



# నిరుపేదలకు ఆపన్న హస్తం.. ప్రతి నెలా నిత్యావసర సరుకుల పంపిణీ.



**పటాన్చెరు నియోజకవర్గం, అక్టోబర్ 18, జనం రిపోర్టర్** నిరుపేదలకు అండగా నిలుస్తున్న ఎం డి ఆర్ ఫౌండేషన్. మాదిరి దేవేందర్ రాజు దాతృత్వాన్ని కొనియాడుతున్న స్థానికులు. ఎం డి ఆర్ ఫౌండేషన్ నిరుపేదలకు అండగా నిలుస్తోంది. నెలకు సరిపోయేలా ప్రతి నెలా పేద వారికి నిత్యావసరం సరుకులు అందిస్తోంది. ఫౌండేషన్ ఛైర్మన్ మాదిరి దేవేందర్ రాజు గారు ఈ నెల నిత్యావసర సరుకుల కిట్ ను పేదలకు అందించారు. పూట గడవడానికి ఇబ్బంది పడే అభాగ్యులకు అండగా ఉండేలా ఈ కార్యక్రమం కొనసాగిస్తామని ఆయన వివరించారు. పటాన్ చెరు పట్టణంలోని పేదలకు ప్రతి నెలా సరుకులు అందిస్తుండటంతో వారంతా దేవేందర్ రాజు దాతృత్వాన్ని స్థానికులు కొనియాడుతున్నారు. ఎం డి ఆర్ ఫౌండేషన్ అభాగ్యులకు పేదలకు వృద్ధులకు వితంతువులకు నిరంతరం సేవ చేస్తూనే ఉంటాము అని దేవేందర్ రాజు అన్నారు.

# చెరుకు రైతుల సమస్యల పరిష్కార కోసం నేడు జనరల్ బాడీ సమావేశం

**– కృష్ణవేణి చెరుకు రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కే రాజన్న**



**అమరచింత వనపర్తి జిల్లా అక్టోబర్ 18 జనం రిపోర్టర్** కృష్ణవేణి చెరుకు రైతు సంఘం ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా చెరుకు రైతుల జనరల్ బాడీ సమావేశం నేడు ఉదయం 10:30 గంటలకు కొత్తకోటలోని ఆర్కే రెడ్డి దాబానందు నిర్వహిస్తున్నట్లు చెరుకు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే రాజన్న తెలిపారు. శుక్రవారం ఒరిచింత మునిసిపాలిటీ కేంద్రంలోని చెరుకు రైతుల తో ఆయనతో మాట్లాడుతూ చెరుకు రైతు సమస్యలైన రికవరీతో సంబంధం లేకుండా టన్ను చెరుకు కు కటింగ్ ట్రాన్స్పోర్ట్ ఎద్దుల బండి అన్ని ఫోను 3500 రూలు ఇవ్వాలన్నారు. 30 ,40 ఎకరాల రైతుల్ని గ్రూపులుగా ఏర్పాటు చేసి టన్ను చెరుకు కటింగ్ ధర 560 రూలు చర్చల్లో నిర్ణయించిన ధరలకే ధరలు అదుపులో ఉంచి కోతలు సీరియల్ గా కోయించడం వేరు పురుగును పూర్తిగా నివారించి చెరుకు పంట నష్టాల బారిన పడకుండా చూడటం పెండింగ్ లో ఉన్న విత్తన బిల్లులు 45 రోజుల్లో ఇవ్వాల్సింది ఆలస్యమైన రైతులకు 16% వడ్డీతో ఇవ్వాలి, రైతులకు ఇవ్వాల్సిన విత్తన సబ్సిడీ లోన్లు డ్రిప్పు లోన్లు లీజు లోన్లు వెంబడే రైతుల ఖాతాలో జమ చేయాలి పరిశ్రమకు చెరుకు పంపిన 14 రోజుల్లో రైతులకు డబ్బులు ఇవ్వాలి ఆలస్యమైనచో 16% వడ్డీతో రైతుల ఖాతాలో జమ చేయాలి పై సమస్యల పరిష్కారం కొరకు జరిగే జనరల్ బాడీ సమావేశం మరియు నూతన కమిటీని ఎన్నుకునేది ఉంది కనుక చెరుకు రైతులు అధిక సంఖ్యలో హాజరై జనరల్ బాడీ సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వాసారెడ్డి ఆత్మకూర్ జోన్ కార్యదర్శి అరుణ్ కుమార్ ఉమ్మడి జిల్లా కమిటీ సభ్యులు రంగారెడ్డి చంద్ర సేనా రెడ్డి రంగారెడ్డి డివిజన్ సెక్రెటరీ శ్రీనివాసులు రైతుల మోహన్ రెడ్డి మహేందర్ పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేక విధానాలపై పోరుబాట

**– నవంబరు 26న దేశవ్యాప్త ఆందోళనలు**

**– రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్**




**అమరచింత వనపర్తి జిల్లా అక్టోబర్ 18 జనం రిపోర్టర్** తెలంగాణ రైతు సంఘం (ఏఐకేఎస్) వనపర్తి జిల్లా ఆఫీస్ బేరర్ సమావేశంజిల్లా అధ్యక్షులు డి బాల్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్ మాట్లాడుతూ మోడీ సర్కార్ అనుసరిస్తున్న కార్పోరేట్, మతోన్మాద విధానాలకు, ప్రజా వ్యతిరేక చర్యలకు వ్యతిరేకంగా పోరాటాన్ని మరింత ఉధృతం చేయాల్సిన అవసరం ఉందన్నారు, కోవిడ్ మహమ్మారి విజృంభణ నేపథ్యంలో 2020లో లాక్డౌన్ విధించిన సమయంలో కేంద్ర కార్మిక సంఘాలు సార్వత్రిక సమ్మె చేపట్టాయి. అదే ఏడాది కర్షకలోకం చారిత్రాత్మక రైతు పోరాటాన్ని సాగించింది. ఈ రెండు పోరాటాల నాలుగో వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని వచ్చే నవంబరు 26న దేశవ్యాప్తంగా భారీ ప్రజా సమీకరణతో ప్రదర్శనలు చేపట్టాలని రైతు, కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేయాలని, ప్రతి రైతుకు రైతు భరోసా ఇవ్వాలని, వరి దొడ్డు ధాన్యాన్ని కూడా బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులను సమీకరించి ఆందోళన పోరాటాలు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తామన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం రైతు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజా సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు వ్యవసాయ కార్మికులు, మహిళలు, యువకులు, విద్యార్థులు తదితర అన్ని సంఘాలు, ప్రజా వేదికలు ఈ పోరాటంలో పాల్గొనాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ గడువు లోగా తమ డిమాండ్లను నెరవేర్చకపోతే దేశవ్యాప్తంగా నిరవధిక పోరాటాలకు సిద్ధమవుతామని తెలిపారు. వ్యవసాయ కార్మికులు, కౌలు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు.ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి బాల్ రెడ్డి,పరమేశ్వర చారి, కోశాధికారి బి వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు మహబూబ్ బాషా,జిల్లా సహాయ కార్యదర్శి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# వేలేరుపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల లో బాల్య వివాహాలు పై అవగాహన సదస్సు



జనం రిపోర్టర్ విలేరుపాడు ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలంలో ఎక్కడైనా బాల్య వివాహాలు చేస్తే తమకు తెలియపర్చాల్ని సూపర్వైజర్ మయూరి తెలిపారు.మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల సమక్షంలో బాల్య వివాహాల నిర్మూలన పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సంధర్భంగా సూపర్ వైజర్ మయూరి మరియు భౌతిక శాస్త్ర అధ్యాపకులు సుజాత మాట్లాడుతూ బాల్య వివాహాలు అనేది సమాజంలో క్లిష్టమైన సమస్యగా మారిందని దీనిని సమూలంగా నిర్మూలించాలని,బాల్య వివాహాల ను ప్రోత్సహించరాదు అన్నారు.బాల్య వివాహాల వలన పిల్లల బాల్యం సురక్షితంగా వారు అభివృద్ధికి నాంది అయిన విద్యను అందుకోలేరు. అఘాయిత్యాలు, అత్యాచారాలు ఎటువంటి వివక్షతకు గానీ అణచివేతకు గురి కాకుండా ఉంటారు అని అన్నారు.ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే దగ్గరలో ఉన్న ఏదైనా ప్రభుత్వ అధికారులకు గానీ టోల్ ఫ్రీ నెంబర్ 112 లేదా 1098 కు తెలియపరచాలని తెలపడం జరిగింది.అనంతరం విద్యార్థులతో అంగన్వాడి కార్యకర్తలతో బాల్య వివాహాల నిర్మూలన కోసం ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ కాలేజి ప్రిన్సిపాల్ నాగేశ్వరావు,అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# తమిళనాడు స్థిరాభివృద్ధికి ఎంజీఆర్ బలమైన పునాది

-మొదటిపేజీ తరువాయి

నాకున్న గౌరవం, తమిళుల అలుపెరగని పోరాట పటిమంటే నాకు ఎప్పటినుంచో గౌరవమని అన్నారు. "ఏఐఏడీఎంకే పార్టీ నాయకత్వానికి, సభ్యులకు, మద్దతుదారులకు నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. అక్టోబరు 17, 1972న 'పురట్చి తలైవర్' తిరు ఎంజీ రామచంద్రన్ ద్వారా పార్టీ స్థాపించబడింది. తమిళనాడులో అన్నాడీఎంకే శరవేగంగా బలీయమైన రాజకీయ శక్తిగా అవతరించింది. నేను అత్యంత గౌరవంగా భావించే నాయకుడు ఎంజీఆర్. పేదల అభ్యున్నతికి కట్టుబడి, ఎవరూ ఆకలితో ఉండకూడదని, ప్రతి వ్యక్తికి గౌరవంగా జీవించే హక్కు ఉందని భరోసా ఇచ్చిన మహానీయుడు. ఎంజీఆర్‌ను అందరిలో ప్రత్యేకంగా ఉంచేది ఆయన దూరదృష్టిగల పాలనే. అభివృద్ధితో సంక్షేమాన్ని సమతుల్యం చేయాలనే అతని నమ్మకం తమిళనాడును దేశంలోని అత్యంత సంపన్న రాష్ట్రాలలో ఒకటిగా మార్చింది. ఎంజీఆర్ నాయకత్వ ప్రధాన లక్షణం కేవలం తక్షణ అవసరాలను తీర్చడం మాత్రమే కాదు, స్థిరమైన పురోగతికి బలమైన




పునాది వేయడం. ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి రెండింటికీ ఆయన నిబద్ధత శాశ్వత వారసత్వంగా మిగిలిపోయింది. ఇది వ్యక్తిగతంగా నాకు స్ఫూర్తినిస్తూనే ఉంది. అసాధారణమైన నాయకత్వంతో ఎంజీఆర్ దార్శనికతను ముందుకు తీసుకెళ్లిన 'పురట్చి తలైవి' జయలలిత ఈ వారసత్వాన్ని మరింత సుస్థిరం చేశారు. ఆమె పరిపాలన ఎంజీఆర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే కాకుండా ప్రజలలో 'అమ్మ'గా శాశ్వతమైన గౌరవాన్ని పొందింది. పొరుగు రాష్ట్రాలతో సామరస్యపూర్వక సంబంధాలను పెంపొందించడంలో ఆమె చేసిన కృషి అభినందనీయం. తెలుగు భాష పట్ల ఆమెకున్న గౌరవం ప్రశంసనీయం. తమిళనాడు ముఖ్యమంత్రిగా పురట్చి తలైవి సెల్వి జయలలిత మరణ సమయంలో, ఆ తర్వాత ఏఐఏడీఎంకే ప్రభుత్వాన్ని సమర్థంగా నడిపించిన వారు ఆమె అడుగుజాడల్లో నిజాయితీగా నడుస్తున్నారు. జనసేన పార్టీ తరపున ఈ ముఖ్యమైన సందర్భంగా అన్నాడీఎంకేకు నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. తమిళనాడు ప్రజలకు సేవ చేయడం, ఎంజీఆర్ ఆశయాలను నెరవేర్చడం, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం, రాష్ట్రాన్ని అభివృద్ధి, శ్రేయస్సు ఉన్నత శిఖరాల వైపు నడిపించడం వంటి వారసత్వాన్ని పార్టీ కొనసాగించాలని నేను కోరుకుంటున్నాను. తమిళ భాష, సంస్కృతి పట్ల నాకు ప్రత్యేక గౌరవం ఉంది. తమిళుల అలుపెరగని పోరాట పటిమపై కూడా నాకు ఎప్పటినుంచో గౌరవం. ఈ సందర్భంగా తిరువళ్లువర్ ఆత్మ సిద్ధులు, సాధువులకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు" అని జనసేనాని తన ట్వీట్‌లో రాసుకొచ్చారు.

# తీరం దాటిన వాయుగుండం

**నెల్లూరు. :** బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ఈ ఉదయం(గురువారం అక్టోబర్ 17న) తీరం దాటింది. నెల్లూరు జిల్లా తడ వద్ద తీరందాటిన వాయుగుండం అల్పపీడనంగా కొనసాగుతోంది. దాదాపు 22 కిలోమీటర్ల వేగంతో వాయుగుండం తీరం దాటిందని అధికారులు చెబుతున్నారు. వాయుగుండం తీరం దాటినందున దక్షిణ కోస్తా రాయలసీమ, ఉత్తర తమిళనాడులో భారీ వర్షాలు పడుతున్నాయి. 55 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తున్నాయి. 3రోజులుగా దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్, రాయలసీమలోని కొన్ని జిల్లాలు, తమిళనాడులోను పదికిపైగా జిల్లాల్లో విపరీతమైన వర్షాలు పడ్డాయి. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. వేల ఎకరాల్లో పంటలు నీట మునిగాయి. ముందస్తు జాగ్రత్తగా లోతట్టుప్రాంతాల ప్రజలను అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించారు. జన జీవనం స్తంభించింపోయింది. ఇప్పుడు వాయుగుండం అల్పపీడనంగా మారుతున్న టైంలో ఐదు జిల్లాల్లో ఆకస్మిక వర్షాలతో వరదలు వచ్చే అవకాశం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు. ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, కడప జిల్లాలకు ఈ ప్రమాదం పొంచి ఉందని చెబుతున్నారు. కృష్ణపట్నం, వాడరేవు, నిజాంపట్నం, మచిలీపట్నం పోర్టుల వద్ద పరిస్థితి అల్లకల్లోలగా ఉంది. సముద్ర ముందుకొస్తోంది. ఈ పోర్టుల వద్ద మూడో నంబరు ప్రమాద హెచ్చరికొ కానసాగుతోంది.

తమిళనాడు, కర్ణాటకలో జోరు వానలు

వాయుగుండం బలహీన పడి అల్పపీడనంగా మారడంతో అధికారులు చెన్నై సహా 4 జిల్లాలకు జారీ చేసిన రెడ్ అలర్ట్ ఉపసంహరించుకున్నారు. చెన్నై, తిరువళ్లూరు, కాంచీపురం,



చెంగల్‌పట్టులో అతి భారీ వర్షాలు మాత్రం కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటించింది. గత రెండు రోజులుగా ఈ జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిశాయి. అందుకే ఆ జిల్లాలకు రెడ్ అలర్ట్ ప్రకటిచారు. బెంగళూరులో కూడా రెండు రోజుల నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. వర్షాలు కారణంగా న్యూజిలాండ్, ఇండియా మధ్య జరగాల్సిన మొదటి టెస్టు మ్యాచ్ తొలి రోజు ఆటను రద్దు చేశారు. కనీసం టాస్ వేయకుండానే ఆటను రద్దు చేశారు. ఇవాళ వర్షం కాస్త తగ్గుముఖం పట్టినందు వల్ల పిచ్‌ను అవుట్ ఫీల్డ్‌ను పరిశీలించి ఓ నిర్ణయం తీసుకోనున్నారు.

ఇంకా పొంచి వాయుగండాలు

అక్టోబర్‌లోనే మరో రెండు అల్పపీడనాలు ఏర్పడే ఛాన్స్ ఉందని వాతావరణ శాఖాధికారులు అంచనా వేస్తున్నారు. ఈనెల 21న తూర్పు మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుంది. ఇది 24 వ తేదీ నాటికి ఒడిశా తీరానికి చేరుకుంటుంది. ఇది తుపానుగా బలపడితే బంగ్లాదేశ్ వద్ద తీరం దాటవచ్చని చెబుతున్నారు. పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడే మరో ఉపరితల ఆవర్తనం 26 నాటికి బంగాళాఖాతంలో వాయుగుండంగా మార వచ్చనే అంచనా ఉంది. ఈ రెండింటి ప్రభావం ఆంధ్రప్రదేశ్‌పై ఉండకపోవచ్చని చెబుతున్నారు. మరోవైపు కోనసీమ జిల్లాలోని అల్లవరం మండలం ఓడలరేవు ఓఎన్జీసీ న్యూ టెర్మినల్ ప్రమాదంలో పడింది. ఓఎన్జీసీ న్యూ టెర్మినల్ కాంపౌండ్ గోడను దాటి టెర్మినల్ వరకు సముద్రపు నీరు చేరుకోవడంతో ఓడలరేవు ప్రజలు కలవరానికి గురవుతున్నారు. ఇప్పటికే టెర్మినల్ సముద్రం వైపు ఉన్న రోడ్డు పూర్తిగా రాకాసి అలలకు ధ్వంసం కాగా ఇదే పరిస్థితి కొనసాగితే టెర్మినల్ కాంపౌండ్ వాల్ కూడా నాశనమయ్యే పరిస్థితి లేకపోలేదని స్థానికులు చెబుతున్నారు. గతంలో ఈ ఓఎన్జీసీ టెర్మినల్‌కు చుట్టూ నిర్మించిన రోడ్డు సముద్రం వైపున పూర్తిగా కోతకు గురైంది. జియోట్యూబ్ పద్ధతిలో ఇక్కడ సముద్రకోత నివారణ చర్యలు తాతాలికంగా చేపట్టారు ఓఎన్జీసీ అధికారులు. అయితే అది శాశ్వత ప్రాతిపదికన చేపట్టకపోగా కొంతమేరకు ఈ జియోట్యూబ్ పద్ధతిలో రాళ్లు ఏర్పాటు చేయడంతో అది కూడా ధ్వసం అయ్యింది. ఇప్పుడు సముద్రం మరింత ముందుకు వచ్చి ఏకంగా సముద్రపు నీరు టెర్మినల్‌లోకి వెళ్లే పరిస్థితి తలెత్తింది. ఓడలరేవు ప్రజలు ఓఎన్జీసీ తీరుపై మండిపడుతున్నారు. ఇప్పటికైనా ఓడలరేవు తీరానికి శాస్వత ప్రాతిపదికన కోత నివారణ చర్యలు చేపట్టాలని, లేకుంటే ఓడలరేవు గ్రామ ఉనికికే ప్రమాదం వాటిల్లే లేకపోలేదని ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

# సంక్షేమ పథకాలన్నీ నిర్వీర్యం

-మొదటిపేజీ తరువాయి

సమయంలో మనం చేసిన మంచి పనులను ప్రజలు గుర్తిస్తారని చెప్పారు. అధికారం ఈరోజు ఉండొచ్చు.. లేకపోవచ్చు. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయత ఉండాలన్నారు. అధికారం కోసం చంద్రబాబు అబద్ధాలకు రెక్కలు కట్టారని పేర్కొన్నారు. ప్రస్తుతం టీడీపీ నేతలు ప్రజల్లోకి వెళ్లే పరిస్థితులు లేవన్నారు. 'ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తగిన సమయం ఉంటుంది. పార్టీని మరింత పటిష్టం చేయడానికి మంచి అవకాశం ఉంది. ప్రతిపక్షంగా, అధికారంలోనూ, మళ్లీ ఇప్పుడు ప్రతిపక్షంగా పార్టీ కొనసాగుతోంది. 15 ఏళ్లలో పార్టీ ప్రస్థానం ముందుకు సాగింది. కాకపోతే మనం ఆర్గనైజ్డ్‌గా యుద్ధం చేస్తున్నామా? లేదా? అన్నది చాలా ముఖ్యం. పార్టీ వ్యవస్థీకతంగా ముందుకు సాగితేనే అది మంచి ఫలితాలను ఇస్తుంది. అప్పుడే మనం రాష్ట్రస్థాయి నుంచి గ్రామస్థాయి వరకూ ఎఫెక్టివ్‌గా ఉంటాం.

జమిలి అంటున్నారు.. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా ఆర్గనైజ్డ్‌గా ఉంటే మన సన్నద్ధంగా ఉంటాం. రాష్ట్ర స్థాయి నుంచి జిల్లాల వరకూ కమిటీలు ఎలా ఉన్నాయి? అన్నదానిపై పరిశీలన, అవగాహన పెంచుకోవాలి. ఇంత దారుణమైన ప్రభుత్వాన్ని ఎప్పుడూ చూసి ఉండం. నాలుగు నెలల్లోనే ఈ ప్రభుత్వం వద్దు బాబు అని ప్రజలు చెప్పే పరిస్థితి నెలకొంది. నేనెప్పుడూ ఇలాంటి ప్రభుత్వాన్ని ఎక్కడా చూడలేదు. ప్రభుత్వం ఎలా విఫలమైందో నాకన్నా.. నాయకులుగా మీరే చెప్తారు. ఇప్పటికీ మనం ప్రతి ఇంటికీ సగర్వంగా వెళ్లగలం. ఎన్నికల మేనిఫెస్టోకు అర్థం తీసుకువచ్చిన పార్టీ మనది. బడ్జెట్‌తోపాటే మనం పథకాలు అమలు చేసే తేదీలతో సంక్షేమ క్యాలెండర్ రిలీజ్ చేసేవాళ్లం. ఇంతకుముందెన్నడూ ఇలా జరగలేదు. ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేక బడ్జెట్‌ను కూడా ప్రవేశపెట్టలేకపోతున్నారు. ఎన్నికలప్పుడు ప్రచారంలో వారిలా మనం అబద్ధాలు చెప్పలేకపోయాం. ప్రతిపక్షంలో కూర్చోవడానికైనా మనం వెనకాడం కాని, అబద్ధాలు చెప్పలేం. నేను ఈ మాటలు చెప్తే ఎవ్వరికీ నచ్చకపోవచ్చు. విలువలు, విశ్వసనీయ అనే పదాలకు అర్థం ఉండాలి. ఆరోగ్య శ్రీ పూర్తిగా నీరుగారిపోయింది, ఆరోగ్య ఆసరా లేదు. ఆస్పత్రులు నిర్వీర్యం అయిపోయాయి. మూడు త్రైమాసికాలు వచ్చినా.. విద్యా దీవెన, వసతి దీవెన లేదు. ఇంగ్లీష్ మీడియం లేదు, సీబీఎస్ఈ లేదు, టోఫెల్ క్లాసులు లేవు. గోరుముద్ద కూడా పాడైపోయింది. అన్ని రంగాలూ దారుణమైన పరిస్థితుల్లో ఉన్నాయి. ఉచిత ఇన్సూరెన్స్ గాలికి ఎగిరిపోయింది. ఆర్బీకేలు పూర్తిగా నిర్వీర్యం అయిపోయాయి. పంటలకు ఎంఎస్‌పీలు రాని పరిస్థితి నెలకొంది. ఇంటివద్దకు



సేవలు నిలిచిపోయాయి. ఏం కావాలన్నా మళ్లీ జన్మభూమి కమిటీల చుట్టూ తిరగాలి. లక్షన్నర పెన్షన్లు ఇప్పటికే తొలగించారు. లా అండ్ ఆర్డర్ ఘోరంగా ఉంది. దిశ యాప్ కూడా ఏమైందో తెలియదు. దారుణంగా అత్యాచారాలు జరుగుతున్నాయి. పోలీసులు దొంగ కేసులకు పరిమితం అయ్యారు. డ్యూటీ మరిచిపోయి మూడు సింహాలకు సెల్యూట్ కాకుండా, రాజకీయనాయకులకు మడుగులొత్తుతున్నారు. ఎక్కడ చూసినా స్కాంలే కనిపిస్తున్నాయి. ఇసుక టెండర్లకు రెండు రోజులే గడువు. కనీసం టెండర్లు పిలుస్తున్నారన్న విషయం ఎవ్వరికీ తెలియదు. టెండర్లు వేయడానికి ఎవ్వరూ కూడా పోని పరిస్థితి ఉంది. ఇసుక రేటు మన హయాంకన్నా డబుల్ రేటు, ట్రిపుల్ రేటు. మన హయాంలో ప్రజలకు రీజనబుల్ రేట్లకు ఇసుక వచ్చేది. ప్రతి నియోజకవర్గంలో 10 పేకాట క్లబ్బులు నడుస్తున్నాయి. ఎవరు ఏం చేయాలన్నా ఎమ్మెల్యేలకు కప్పం కట్టాల్సిందే. డబ్బు ఇవ్వకపోతే వ్యాపారమే లేదు. పోలీసుల సహాయంతో బెదిరిస్తున్నారు. నాలుగు నెలల్లో ఇంతటి అధ్వాన్నమైన పాలన ఎప్పుడూ చూసి ఉండం. ఇలాంటి సమయంలో మనం చేసిన మంచి పనులను ప్రజలు గుర్తిస్తారని జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు.

మరో ఆరునెలల్లో సమావేశం ఉంటుందని కచ్చితంగా అప్పటికి గ్రామస్థాయిలో పార్టీ పటిష్టంగా ఉండేలా చూడాలన్నారు జగన్. పార్టీకి గ్రామస్థాయి కమిటీలతోపాటు అనుబంధ విభాగాలకి కూడా గ్రామస్థాయిలో కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఏదో కమిటీలు ఏర్పాటు చేసి వదిలేయకుండా వాటి పని తీరును మోనిటరింగ్ చేయాలన్నారు. అప్పుడే పెట్టిన లక్ష్యం నెరవేరుతుందని చెప్పుకొచ్చారు. అలాంటి పార్టీయే నెంబర్ వన్‌గా ఉంటుదన్నారు. వైసీపీకి గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పటిష్టమైన నాయకత్వం ఉందన్న జగన్... వాటిని సరైన విధంగా నడిపించాల్సిన బాధ్యత నాయకులపై ఉందని సూచించారు. అప్పుడే పార్టీ ఇచ్చే పిలుపుతో కేడర్‌లో కదలిక వస్తుందన్నారు. గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ఉండాలని దిశానిర్దేశం చేశారు.

మళ్లీ తమను అధికారంలోకి తీసుకొచ్చేది విశ్వసనీయతే అన్నారు జగన్. వైసీపీ ఇచ్చిన పథకాలు చేసిన పనులు ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని వివరించారు. ప్రతి వైసీపీ కార్యకర్త కూడా ధైర్యంగా ప్రజల్లోకి వెళ్లగలడని... టీడీపీ కూటమి కార్యకర్తలు చేయగలరా అని ప్రశ్నించారు. అధికారంలోకి ఉన్నప్పుడు అమలు చేసిన పథకాలే వైసీపీకి శ్రీరామ రక్ష అని చెప్పుకొచ్చారు. సోషల్ మీడియా కాలంలో యుద్ధం చేయాల్సింది ఒక్క చంద్రబాబుతోనే కాదని చెడిపోయిన వ్యవస్థలతో అని విమర్శలు చేశారు జగన్. పత్రికలతోపాటు సోషల్‌మీడియాతో యుద్ధం చేయాలన్నారు. వాటికన్నా బలంగా తయారు కావాలని సూచించారు. పార్టీ కమిటీలన్నీ సోషల్ మీడియాకు అనసంధానం కావాలన్నారు. సోషల్ మీడియాలో యాక్టివ్ కావాలని నేతలకు సూచించారు. ఎవరి సోషల్ మీడియా పేజ్ వాళ్లే రన్ చేసుకునేలా ఉండాలన్నారు. సోషల్ మీడియా ద్వారా పార్టీ మెసేజ్ గ్రామస్థాయికి వెళ్లాలని హితవు పలికారు. ఇలా ప్రతి అంశంపై దృష్టిపెట్టి దేశంలో అత్యంత బలమైన పార్టీగా వైఎస్సార్‌సీపీ తయారు కావాలని ఆకాంక్షించారు

## ఏపీలో రిపోర్టు చేసిన నలుగురు ఐఏఎస్ అధికారులు

రాష్ట్ర విభజన సందర్భంగా ఏపీకి కేటాయించినప్పటికీ, తెలంగాణలోనే విధులు నిర్వర్తిస్తున్న ఐఏఎస్ అధికారులు... డీవోపీటీ ఆదేశాల నేపథ్యంలో ఎట్టకేలకు నేడు ఏపీలో రిపోర్టు చేశారు. ఐఏఎస్ అధికారులు ఆమ్రపాలి కాటా, రొనాల్డ్ రాస్, వాకాటి కరుణ, వాణీ ప్రసాద్ ఏపీ సీఎస్ కు రిపోర్టు చేశారు. ఈ నలుగురు ఐఏఎస్ అధికారులు తెలంగాణలోనే కొనసాగేందుకు తీవ్ర ప్రయత్నాలు చేశారు. క్యాట్ ను ఆశ్రయించినా ఫలితం లేకపోయింది. తెలంగాణ హైకోర్టులోనూ వారికి చుక్కెదురైంది. దాంతో డీవోపీటీ ఆదేశాలను పాటించక తప్పలేదు. ఈ క్రమంలో నలుగురు ఐఏఎస్ అధికారులు నిన్న సాయంత్రం తెలంగాణ నుంచి రిలీవ్ అయ్యారు.

## టీడీపీ ఆఫీసులో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీల సమావేశం

నాయకుడికి విశ్వసనీయత రావాలంటే ఎంతో సమయం పడుతుందన్న చంద్రబాబు.. అదే విశ్వసనీయత పోవడానికి నిమిషం చాలని అభిప్రాయపడ్డారు. తనతో సహా ఎవరికైనా ఇదే ఫార్ములా వర్తిస్తుందని చెప్పారు. మరోవైపు వైసీపీ ప్రభుత్వ నిర్వాకంతో వారసత్వంగా అనేక సమస్యలు వచ్చాయన్న చంద్రబాబు.. రోడ్లపై గుంతలు పూడ్చటానికే రూ.700 కోట్లు అవుతుందని అన్నారు. తప్పు చేసిన వారిని ఎవర్నీ వదిలిపెట్టమన్న చంద్రబాబు.. అలాగని కక్ష సాధింపు చర్యలకు దిగితే వైసీపీకి మనకి తేడా లేదని ప్రజలు అనుకుంటారని అన్నారు. తప్పు చేసిన వారిని చట్ట ప్రకారం శిక్షిస్తామని.. వదిలేది ఉండదని స్పష్టం చేశారు. ఇక చిన్న ఉద్యోగి తప్పు చేసినా ఆ ప్రభావం సీఎంపై పడుతుందని.. అలాగే ఎన్డీఏలో ఉన్న ఏ కార్యకర్త తప్పు చేసినా సీఎంతో పాటు ప్రభుత్వంపై కూడా ఆ ప్రభావం ఉంటుందన్నారు. మన ప్రవర్తన పార్టీకి నష్టం జరగకుండా చూసుకోవాలని నేతలకు సూచించారు. ఏపీలో నూతన మద్యం విధానం, ఇసుక పాలసీలు అమల్లోకి వచ్చిన సంగతి తెలిసిందే. అయితే మద్యం, ఇసుక వ్యవహారాల్లో కూటమి ప్రజాప్రతినిధుల జోక్యం ఉంటోందంటూ అక్కడక్కడా వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇలాంటి వాటిలో జోక్యం వద్దంటూ సీఎం చంద్రబాబు నాయుడు ఇప్పటికే పలుసార్లు నేతలను హెచ్చరించారు. తాజాగా మంగళగిరి పార్టీ ఆఫీసులో టీడీపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో జరిగిన భేటీలోనూ చంద్రబాబు నాయుడు ఇదే విషయాన్ని ప్రస్తావించారు. అయితే కొంతమందికి మాత్రం ఈ విషయంలో చంద్రబాబు మినహాయింపు ఇచ్చినట్లు తెలిసింది. నేతలను ఉద్దేశించి మాట్లాడిన చంద్రబాబు నాయుడు.. వారసత్వంగా మద్యం వ్యాపారం చేసుకునేవారు పర్లేదు కానీ.. కొత్తగా ఈ వ్యాపారం ప్రారంభించాలని మాత్రం అనుకోవద్దని సూచించారు. దీనివలన పార్టీ ప్రతిష్ట దెబ్బతింటుందని చంద్రబాబు చెప్పారు.

## వైసీపీ నాయకులను వేధించడమే ప్రభుత్వం పనిగా పెట్టుకుంది

-మొదటిపేజీ తరువాయి

భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. తనను గురువారం విచారణకు పిలిచారని, రోజూ నిందితుల సంఖ్యను పెంచుకుంటూ వెళ్తున్నారని సజ్జల పేర్కొన్నారు. ఘటన జరిగిన రోజు తాను ఇక్కడ లేనని, ఇదే విషయాన్ని పోలీసుల విచారణలో తెలిపానన్నారు. టీడీపీ కార్యాలయంపై దాడి ఘటనతో తనకు ఏ మాత్రం సంబంధం లేదన్నారు. ఆరోజు చాలా దూరంలో వేరే కార్యక్రమంలో పాల్గొన్నానని, ఆ వివరాలను విచారణ అధికారులకు ఇచ్చినట్లు తెలిపారు. ఏపీలో నెలకొన్న సమస్యల నుంచి ప్రజల దృష్టిని మరల్చడానికి వైసీపీ నాయకులపై ప్రభుత్వం తప్పుడు కేసులు బనాయిస్తుందని వైసీపీ నాయకుడు సజ్జల రామకృష్ణారెడ్డి ఆరోపించారు. టీడీపీ కార్యాలయంపై దాడికేసులో మంగళగిరి పోలీస్‌స్టేషన్‌లో విచారణ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. టీడీపీ అధికారంలోకి వచ్చాక ప్రజల సమస్యలను పరిష్కరించకుండా కేవలం వైసీపీ పార్టీకి చెందిన నాయకులపై దాడులు, అక్రమ కేసులు పెడుతూ, భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. సమస్యల నుంచి దృష్టిని మరల్చడానికి తప్పుడు వాంగ్మూలం సృష్టించి వారిని పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి విచారిస్తున్నారని మండిపడ్డారు. ఘటన జరిగిన రోజున బద్వేలులో జరుగుతున్న ఉప ఎన్నికల్లో ఉన్నానని, దాడికేసులో తన ప్రమేయం లేదని పేర్కొన్నారు.

వైసీపీ నాయకులు స్వేచ్ఛగా తిరుగకుండా ఆటంకాలు కలిగిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం వైసీపీ నాయకులు ఏం చేసినా వైసీపీ నాయకులు బెదిరిపోరని, కళ్లు మూసుకుని, తెరుచుకునే లోగా ఎన్నికలు వస్తాయని గుర్తించుకోవాలని తెలిపారు. వైఎస్ జగన్ పాలనలో ఆధారాలు లేకుండా ఎవరిపై కేసులు నమోదు చేయలేదని వెల్లడించారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం తప్పుడు ఆలోచనలు మానుకోవాలని సూచించారు. రాష్ట్రంలో ప్రతిపక్షం లేకుండా చేయాలని భావించడం ప్రజాస్వామ్యంలో సరియైనది కాదని అన్నారు.

**రాజకీయ కక్ష..**

వైసీపీ నేతలపై టీడీపీ కక్షపూరిత చర్యలకు దిగుతోందని సజ్జల రామకృష్ణారెడ్డి ఆరోపించారు. విపక్షం లేకుండా చేయాలని టీడీపీ కూటమి ప్రభుత్వం భావిస్తోందన్నారు. వైసీపీకి సీట్లు తక్కువగా వచ్చి ఉండవచ్చని.. 40 శాతం ఓట్లు పడ్డాయనే విషయాన్ని గుర్తించుకోవాలన్నారు. ఎన్నికల హామీల అమలు నుంచి రాష్ట్ర ప్రజల దృష్టి మళ్లించడంకోసమే ఈ కేసులు పెడుతున్నారన్నారు. పోలీసుల దర్యాప్తు పారదర్శకంగా జరగడం లేదని ఆరోపించారు. టీడీపీ ప్రభుత్వం మొదలు పెట్టిన తప్పుడు సంస్కృతికి బదులు కూడా ఇలాగే ఉంటుందని హెచ్చరించారు. 2019 నుంచి తాము కక్ష పూరితంగా వ్యవహరిస్తే టీడీపీ నాయకులు చాలా ఇబ్బంది పడేవారన్నారు. ఇప్పటికైనా టీడీపీ ప్రభుత్వం ఇటువంటి పనులు మానుకోవాలని తెలిపారు. దాడిలో పాల్గొన్నవారు తమ పేర్లు చెప్పారా లేదా పోలీసులు రాసుకున్నారా అని ప్రశ్నించారు.

**ఆధారాలతో ప్రశ్నించినా..**

టీడీపీ కార్యాలయం దాడి ఘటనపై పోలీసులు వివిధ కోణాల్లో దర్యాప్తు చేస్తున్నారు. పోలీసుల తమ విచారణలో ఎన్నో ఆధారాలు సేకరించినట్లు తెలుస్తోంది. దాడి ఘటనలో సజ్జల రామకృష్ణారెడ్డి ప్రమేయం ఉందనడానికి ఆధారాలు లభించడంతోనే సజ్జలకు నోటీసులు జారీచేసి దర్యాప్తునకు పిలిచినట్లు తెలుస్తోంది. సజ్జల మాత్రం తనకు ఈ ఘటనతో ఎలాంటి ప్రమేయం లేదని, ఆ రోజు ఎక్కడో దూరంగా ఉన్నానని చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నట్లు చర్చ జరుగుతోంది. సజ్జల డైరెక్షన్‌లో దాడికి ప్లాన్ జరిగిందనే ప్రచారం జరిగింది. వైసీపీ ప్రభుత్వంలో నామ మాత్రంగా కేసు నమోదు చేసినా.. అప్పటి వైసీపీ ప్రభుత్వం ఒత్తిడితో కేసు దర్యాప్తు ముందుకు సాగలేదనే విమర్శలు వినిపించాయి.

## అమెరికాలో ఐటీ సినర్జీ సదస్సుకు మంత్రి నారా లోకేశ్

-మొదటిపేజీ తరువాయి

జరిగే ఐటీ సినర్జీ కాన్ఫరెన్స్ కు లోకేశ్ హాజరుకానున్నారు. అమెరికా పర్యటనకు మంత్రి లోకేశ్ వెంట ముఖ్యమంత్రి అదనపు కార్యదర్శి కార్తికేయ మిశ్రా, ఏపీఈడీబీ సీఈవో సాయికాంత్ వర్మ కూడా వెళుతున్నారు. లోకేశ్ బృందం ఏపీకి తిరిగొచ్చే వరకు ఏపీఈడీబీ సీఈవోగా సాధారణ పరిపాలన శాఖ కార్యదర్శికి బాధ్యతలు అప్పగించారు.

# 21న జరిగే అష్టావధాన కార్యక్రమం.



**పొన్నూరు అక్టోబర్ 18. జనం రిపోర్టర్:** ఈనెల 21న అష్టావధాన కార్యక్రమం బ్రాహ్మణ మహాసభ పొన్నూరు వారి ఆధ్వర్యంలో బ్రాహ్మణ బజార్ లోని శంకరమఠంలో అష్టావధాన కార్యక్రమం సాయంత్రం 6:30 గంటలకు జరుగుతుందని బ్రాహ్మణ మహాసభ పూర్వాధ్యక్షులు పులిపాక వెంకట సత్యసాయి వరప్రసాద్ తెలిపారు. శుక్రవారం శంకరమఠంలో ఆయన మీడియాతో మాట్లాడారు. అద్దంకి పట్టణానికి చెందిన నారాయణ బాలసుబ్రమణ్యం అవధాని చే కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సాహితీ ప్రియులు, సాహిత్య అభిమానులు, స్వర్ణపురి పట్టణ ప్రముఖులు, తెలుగు భాషాభిమానులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో విశ్రాంత తెలుగు పండితులు ఎం కృష్ణ కిషోర్, బ్రాహ్మణ మహాసభ సభ్యులు దేశరాజు బాలగంగాధర్ తిలక్ తదితరులు పాల్గొన్నారు.

# సొసైటీ మాజీ చైర్మన్ కొల్లూరి రాంబాబు ఆధ్వర్యంలో వేగ నియంత్రణ బోర్డులు ఏర్పాటు





**జనం రిపోర్టర్ జీలుగుమిల్లి** జీలుగుమిల్లి అక్టోబర్ 18.. ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం దర్భ గూడెం పంచాయతీ పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో కీర్తిశేషులు శ్రీమతి కొల్లూరి పద్మావతి కీర్తిశేషులు కుమారుడు కొల్లూరి దుర్గాప్రసాద్ జ్ఞాపకార్థం లక్ష్మీపురం గ్రామంలో ఎన్. హెచ్ 365 రాష్ట్ర రహదారికి వేగ నియంత్రణ బోర్డులను వైయస్సార్ మాజీ సొసైటీ అధ్యక్షులు కొల్లూరి రాంబాబు శుక్రవారం ఏర్పాటు చేయించారు రాష్ట్ర రహదారిపై అతి వేగంగా వస్తున్న వాహనాలను నియంత్రించడానికి బోర్డులను జీలుగుమిల్లి ఎస్ఐ పి. నవీన్ కుమార్ పర్యవేక్షణలో కొల్లూరి రాంబాబు సహకారంతో రహదారి పై సుమారు 20 ఐరన్ పీపాలు రెండు బోర్డులను లక్ష్మీపురం టర్నింగ్ నుండి కనకదుర్గమ్మ గుడి వరకు రహదారిపై ఏర్పాటు చేయడం జరిగింది వాహన చాధకులు ఈ రహదారిపై ఏర్పాటు చేసిన వేగ నియంత్రణ బోర్డులు చూసి వాహన చాధకులు వేగాన్ని తగ్గించి వెళ్లేందుకు ఉపయోగపడుతుందని అన్నారు దీని ద్వారా యాక్సిడెంట్లను కొంతవరకు తగ్గించడానికి ఉపయోగపడుతుందని ఇటువంటి మంచి పనులు చేస్తున్న కొల్లూరి రాంబాబుని ఆయన చేయబడిన స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో భాగంగా పలువురు గ్రామస్తులు అభినందించారు ఈ కార్యక్రమంలో దర్భ గూడెం ఉపసర్పంచ్ కేతిరెడ్డి రాఘవరెడ్డి ,పైడిమర్ల జగన్మోహన్ రెడ్డి ,కొప్పుల చౌదరి రెడ్డి ,ఎంపీటీసీ సున్నం సురేష్ ,ఎర్రమళ్ళ సత్యనారాయణ గుర్రాల సురేష్, ధర్మేంద్ర ,గ్రామస్తులు పాల్గొన్నారు

# మునిపల్లె మామిళ్ళపల్లి గ్రామాలలో పల్లె పండుగ..



**పొన్నూరు అక్టోబర్ 18. జనం రిపోర్టర్:** ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర వ్యాప్తంగా 30 వేల పన్నులు ఎన్ఆర్ఇజిఎస్ 100% నిధులుతోరూ .4500 కోట్లతో 3 వేల సీసీరోడ్లు, 500 కిలోమీటర్లు తారు రోడ్లు, 25 వేల గోకులాలు, 10 వేల వాన నీటి సంరక్షణ కంధకాలకు పంచాయతీ గ్రామం సభలో ఆమోదం పొంది పనులు చేయటానికి పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమం నిర్వహిస్తుందని పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ అన్నారు. శుక్రవారం పొన్నూరు మండలంలోని మునిపల్లె మామిళ్ళపల్లి గ్రామాలలో పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాలు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. వివిధ గ్రామాలలో అభివృద్ధి పనులలో భాగంగా సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు నియోజకవర్గ ఎలక్షన్ పోల్ మేనేజ్మెంట్ కో-ఆర్డినేటర్ మాదాల వెంకటేశ్వరరావు, గుంటూరు పార్లమెంట్ రైతు విభాగ ప్రధాన కార్యదర్శి బొర్రు రామారావు, మండల పార్టీ అధ్యక్షులు బండ్లమూడి బాబురావు, మొవ్వ వెంకటకృష్ణ, బుద్దా వెంకట శివమ్మ, వేజెండ్ల సామ్రాజ్యం, పఠాన్ బాషా, నాగ భైరవ వెంకట పూర్ణచంద్, చిలమకూరి వెంకటేశ్వరరావు, రావుల మంగావతి, సొపాటి వెంకట్రావు, రామినేని శ్రీనివాసరావు, మున్నంగి సుబ్బారెడ్డి, గరిగంటి సాయిబాబు, ఆరమండ విజయ్, చిలుక రవి, విరయ్య, శివయ్య, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం పోలీస్ శాఖ.కమీషనర్ ఆఫ్ పోలీస్ కార్యాలయం, సైబరాబాద్. నోటిఫికేషన్..



GOVERNMENT OF TELANGANA
POLICE DEPARTMENT

Office of the
Commissioner of Police,
Cyberabad.

Rc.No.M1/933/Group-I/Notification/Cyb/2024 Dated: 17.10.2024

**NOTIFICATION**

With a view to maintain public order public peace and to prevent obstruction of any lawfully employed person or causing disturbance of public tranquility or a riot or an affray in the areas covered by certain Police Stations in the limits of Cyberabad Commissionerate I Avinash Mohanty, IPS., Commissioner of Police, Cyberabad, in exercise of the powers vested me U/Sec 163 BNSS do hereby prohibit assembly of five or more persons around (200) meters radius at all the examinations centers to conduct **Mains examination for the posts under Group-I service from 21.10.2024 to 27.10.2024 between 02.00 PM to 05.00 PM.** Further, Photocopy (Xerox) & Internet Centers shall be closed within the radius of (100) meters from the examination centers.

**The following are exempted from the operation of this order.**

- Police Officers on duty.
- Military Personnel on duty.
- Home Guards on duty.
- Flying Squad, Education Department.
- Funeral processions.

This order will remain in force **from 21.10.2024 to 27.10.2024 from 06.00 AM to 06.00 PM** at all the examination centers of Cyberabad Police Commissionerate.

The Public are hereby informed that any person violating the above orders shall be liable for prosecution under Section-163 BNSS.

Sd/-
Commissioner of Police,
Cyberabad.

**రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, అక్టోబర్, 18,(జనం రిపోర్టర్)** సైబరాబాద్ కమిషనరేట్ %×% అవినాష్ మహంతి, ఐపీఎస్ పరిధిలోని కొన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్న ప్రాంతాల్లో ప్రజా శాంతి భద్రతలను కాపాడేందుకు మరియు చట్టబద్ధంగా ఉద్యోగం చేస్తున్న వ్యక్తికి ఆటంకం కలిగించకుండా ఉండేందుకు ప్రజల ప్రశాంతతకు భంగం కలిగించడంహా లేదా అల్లర్లు జరగకుండా నిరోధించడం కోసం. కమీషనర్ ఆఫ్ పోలీస్, సైబరాబాద్, నాకు యు/ఎస్ఈసీ 163 భారతీయ నగరిక్ సూరక్ష సంహితా, ఇచ్చిన అధికారాలను ఉపయోగించి అన్ని పరీక్షా కేంద్రాల వద్ద (200) మీటర్ల పరిధిలో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు సమావేశాన్ని నిషేధించారు. గ్రూప్-%×% సర్వీస్ కింద ఉన్న పోస్టులకు మెయిన్స్ పరీక్షను నిర్వహించేందుకు 21.10.2024 నుండి 27.10.2024 వరకు సమయం మధ్యాహ్నం 02.00 గంటలహా నుండి సాయంత్రం 05.00 గంటల వరకు, నిర్వహించబడుతుంది.హా ఫోటోకాపీ (జిరాక్స్) మరియు ఇంటర్నెట్ కేంద్రాలు పరీక్షా కేంద్రాల నుండి (100) మీటర్ల పరిధిలో మూసివేయబడతాయి. ఈ కింది వారికి మినహాయింపు ఇవ్వబడింది. విధుల్లో ఉన్న పోలీసు అధికారులు. విధి నిర్వహణలో సైనిక సిబ్బంది. విధుల్లో హెూంగార్డులు. ఫ్లయింగ్ స్క్వాడ్, విద్యా శాఖ. అంత్యక్రియల ఊరేగింపులు. ఈ ఉత్తర్వు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లోని అన్ని పరీక్షా కేంద్రాలలోహా 21.10.2024 నుండి 27.10.2024 వరకు ఉదయం 06.00 నుండి సాయంత్రం 06.00 గంటల వరకు అమలులో ఉంటుంది. పై ఆదేశాలను ఉల్లంఘించే ఎవరైనా సెక్షన్-163 భారతీయ నగరిక్ సూరక్ష సంహితా, ప్రకారం ప్రాసిక్యూషన్ ప్రకారం చర్యలు తీసుకుంటాం అని ప్రజలకు తద్వారా తెలియజేస్తున్నాను సైబరాబాద్ పోలీస్ కమిషనర్..

# నారాకోడూరులో గుర్తుతెలియని మహిళా మృతదేహం.



**పొన్నూరు అక్టోబర్ 18. జనం రిపోర్టర్:** గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం నారాకోడూరు గ్రామం జి బి సి రోడ్డు ఈస్టర్ కంపెనీ దగ్గర శుక్రవారం గుర్తుతెలియని మహిళ (50) మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. సమాచారం చేబ్రోలు పోలీసులకు తెలియజేయగా పోలీసులు ఘటనా స్థలానికి వచ్చి పరిశీలించారు. మహిళా ఎవరు ఎలా మృతి చెందింది అనే కోణంలో విచారిస్తున్నారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

# నేడు డయల్ యువర్ డిఎం కార్యక్రమం.

**పొన్నూరు అక్టోబర్ 18. జనం రిపోర్టర్:** పొన్నూరు పట్టణ పరిసరప్రాంత ప్రయాణీకులు పొన్నూరు డిపోలో నేడు డయల్ యువర్ డిఎం కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు మేనేజర్ టి. అజిత కుమారి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆర్టీసీ డిపో అభివృద్ధికి సంభందించిన విషయాలపై అమూల్యమైన సూచనలు,సలహాలు ఇవ్వవలసినదిగా ఆమె కోరారు. ఉదయం 10 గం. నుండి11 గ%శీ% వరకు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 9959225267 ఫోన్ నెంబర్ ద్వారా తెలియజేయాలని కోరారు.



# ఘనంగా అన్నసమారాధన

మొగల్తూరు,అక్టోబరు18: జనం రిపోర్టర్: దేవీ శరన్నవరాత్రి వేడుకలు ముగింపు సందర్భంగా మొగల్తూరు పంచాయతీ కుక్కలవారితోటలో శుక్రవారం ఘనంగా అన్న సమారాధన నిర్వహించారు. గ్రామంలో 22వ శరన్నవరాత్రి వేడుకలు ముగింపు సందర్భంగా నిర్వహించిన ఈసమారాధనలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.



# రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్‌ను కలిసిన ఎస్సీ, ఎస్టీ విద్యుత్ ఉద్యోగుల నాయకులు

**హసన్ పర్తి మండలం అక్టోబర్ 18 జనం రిపోర్టర్** హన్మకొండలో శుక్రవారం పర్యటించిన రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను ఎన్పీడీసీఎల్ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసారు. పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కంపెనీ కార్యదర్శి బక్క దానయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ ఉపేందర్, కంపెనీ ఉపాధ్యక్షులు రౌతు రమేష్‌కుమార్, కంపెనీ ఆర్గనైజింగ్ కార్యదర్శి సాదు కుమారస్వామి, రూరల్ జిల్లా కార్యదర్శి జడల రవి తదితరులు పాల్గొన్నారు.



# ఈర్లదిన్నె గ్రామపంచాయతీలో ప్రభుత్వ స్కీముల అమలుపై ఎన్ ఎల్ ఎం, టీం సభ్యుల పరిశీలన

**అమరచింత వనపర్తి జిల్లా అక్టోబర్ 18 జనం రిపోర్టర్** వనపర్తి జిల్లా అమరచింత మండలం ఈర్లదిన్నె గ్రామపంచాయతీలో శుక్రవారం నేషనల్ లెవెల్ మానిటరింగ్ టీం సభ్యులు చీఫ్ అకౌంటెంట్ పాటిల్, దేశ్ పాండే సంబంధిత అధికారులతో సమావేశమయ్యారు. ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ గ్రామపంచాయతీ ఖర్చులు, పెన్షన్స్ వీటిపై డిఆర్డిఏ ఉమాదేవి, పిడి, నాగేంద్రం ఏపిడి, సుల్తాన్, ఎంపీడీవో శ్రీనివాసులతో సమావేశమై వీటిపై ఆరా తీశారు. ఈ సందర్భంగా వారు సంబంధిత అధికారులతో మాట్లాడుతూ రికార్డులు వెంట వెంటనే అప్లోడ్ చేయాలని అలాగే ఈ టైం లో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ స్కీములకు సంబంధించిన పనితీరు అలాగే ఖర్చులు వీటిపై అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ నరసింహులు ఏపీఎం శ్రీనివాసులు ఏపీ వతోపాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.



# అక్టోబర్ 22 నుంచి ఆధార్ క్యాంపులు

ఏపీ ప్రజలకు బిగ్ అలర్ట్. అక్టోబర్ 22 నుంచి ఏపీ ప్రభుత్వం ఆధార్ ప్రత్యేక క్యాంపులు చేపట్టనుంది. గ్రామ, వార్డు సచివాలయాలు, కాలేజీలు, స్కూళ్లు, అంగన్వాడీ సెంటర్లలో నాలుగు రోజుల పాటు ఈ క్యాంపులు నిర్వహించనున్నట్లు వెల్లడించింది. ఈ క్యాంపుల్లో కొత్త ఆధార్ నమోదు, బయోమెట్రిక్ అప్‌డేట్, డెమోగ్రాఫిక్ అప్‌డేట్, ఈ-ఆధార్ వంటి సేవలందించనున్నారు.

# సిద్ధరాచర్ల పంచాయతీలో పల్లె పండుగ వారోత్సవం.

**జనం న్యూస్ నార్పల:** మండలం పరిధిలోని సిద్ధరాచర్ల పంచాయతీ పరిధిలోని ఎస్. కొట్టాల గ్రామంలో శుక్రవారం రోజు పల్లె పండుగ వారోత్సవాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులు నిర్వహించారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా 23 లక్షల వ్యయంతో సిసి రోడ్ల నిర్మాణానికి సర్పంచ్ సాకే. రామాంజనేయులు, ఎంపీడీవో గంగావతి, ఎంపీటీసీ సభ్యులు శంకర్ యాదవ్ భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో పల్లె పండుగ కార్యక్రమం ద్వారా అభివృద్ధి పనులు చేపట్టడం హర్షదాయకమని సర్పంచ్ రామాంజనేయులు తెలిపారు. గ్రామంలో రోడ్లు సరిగా లేకపోవడం వల్ల ప్రజలు అవస్థలు పడే వారిని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటరమణ, ఏపీవో ఎర్రమ్మ, వార్డ్ మెంబర్ సావిత్రమ్మ, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ హరికుమార్ రెడ్డి, ధనుంజయ, సతీష్, పోతులయ్య, నరసింహ, కిష్ట, తిరుపాలు, శంకర్, రాజు, వెంకటరమణ, మహేష్, మారుతి, భూషణ తదితరులు పాల్గొన్నారు.




# అంగన్వాడి కేంద్రానికి దారేది.....?

- వర్షపు నీటిలో.. ప్రకాశం పాఠశాల, అంగన్వాడీ కేంద్రం
- పాఠశాల, కళా ప్రాంగణమంత.. పారిశుధ్య వాహనాలే..
- సర్రున జారుతున్న... పట్టించుకోని అధికారులు

**రేపల్లె అక్టోబర్ 18 జనం రిపోర్టర్** అది రవాణా సౌకర్యం లేని మారుమూల లోతట్టు ప్రాంతం కాదు.. పట్టణ పురపాలక సంఘ పరిధిలో ప్రధాన రహదారి వెంట ఉన్న ప్రకాశం మున్సిపల్ ప్రాథమిక పాఠశాల ప్రాంగణం. గత పాలకుల విపరీత పోకడలకు.. ప్రస్తుత అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం ఓపెన్ దియేటర్ ప్రాంగణం. ఆంధ్ర రాష్ట్ర అవతరణకు పాటుబడిన మహనీయుడు టంగుటూరి ప్రకాశం పంతులు పేరుతో పట్టణంలో ఏర్పాటుచేసిన మున్సిపల్ ప్రాథమిక పాఠశాల ప్రాంగణం వర్షపు నీటిలో నానుతూ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు నరకప్రాయంగా మారింది. వర్షం పడిన తర్వాత కొన్ని వారాల తరబడి పాఠశాల ప్రాంగణంలో నిలువ ఉన్న వర్షపు నీటిలో నడవాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇదే ప్రాంగణంలో..చిన్నారులకు అక్షరాభ్యాసం చేసి విద్యాబుద్ధులు అలవర్చేందుకు, బాలింతలకు గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారాన్ని అందించే అంగన్వాడి సెంటర్ కూడా ఉంది. పట్టణంలో నడిబొడ్డున ప్రధాన రహదారి వెంట ఓపెన్ దియటర్ గా గత 50 సంవత్సరాలుగా పిలవబడుతున్న కళా ప్రాంగణాన్ని గత పాలకులు కళ తప్పించారు. ప్రస్తుత పాలకులు గత ప్రభుత్వం లో ఉన్న వాటిని కొనసాగించడంతో మరింత నిర్లక్ష్యానికి గురైందని విద్యార్థుల తల్లిదండ్రులకు ఆరోపిస్తున్నారు.. 2019 వరకు ఓపెన్ ధియేటర్ ప్రాంగణం వివిధ సాంస్కృతిక కార్యకలాపాలతో పాటు, చిన్న చిన్న సభలు సమావేశాలు.. పాఠశాల లేని సమయంలో పట్టణ ప్రజల అవసరాల నిమిత్తం వివిధ శుభకార్యాలు నిర్వహించేందుకు అనుకూలంగా ఈ ప్రాంగణాన్ని ఉపయోగించేవారు. ప్రకాశం మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో పిల్లలతో కలకలలాడుతూ ఉండేది. అలాంటిది 2019లో వైసీపీ ప్రభుత్వం వచ్చాక పాఠశాల ప్రాంగణాన్ని అద్వాన్నంగా.. అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మార్చారనే ఆరోపణలు ఉన్నాయి. నాడు నేడు అంటూ పాఠశాలల అభివృద్ధికి నిధులు కేటాయించిన గత ప్రభుత్వం.. ప్రకాశం ప్రాథమిక పాఠశాల అభివృద్ధి చెయ్యకపోగా నిర్వీర్యం చేశారనే విమర్శలు ఉన్నాయి. పాఠశాల ప్రాంగణంలో అంగన్వాడి కేంద్రం ఏర్పాటు చేయడంతో పాటు, డ్వాక్రా మహిళల వ్యాపార అభివృద్ధికి మహిళా మార్ట్ ను ఏర్పాటు చేశారు. అప్పటినుండి పురపాలక సంఘంలో పారిశుధ్య పనులు నిర్వహించే సామాగ్రిని ఏర్పాటు చేయటం, పారిశుధ్య పనులకు ఉపయోగించే యంత్రాలను పాఠశాల ప్రాంగణంలో నిలుపుదల చేసి విద్యార్థుల ఆడుకోవటానికి వీలు లేకుండా కళా ప్రాంగణ కళ తప్పించారు. ప్రకాశం మున్సిపల్ పాఠశాల ప్రాంగణంలో ఉన్న 8,9,10 వార్డ్ లకు చెందిన అంగన్వాడీ సెంటర్, ప్రాథమిక పాఠశాల విద్యార్థులు లోపలికి వెళ్లేందుకు కనీసం మార్గం కూడా లేకుండా.. వర్షపు నీరు చుట్టూ చేరి అపరిశుభ్ర వాతావరణం ఏర్పడింది. అంగన్వాడి కేంద్రానికి వచ్చే బాలింతలు గర్భిణీ స్త్రీలు చిన్నారులు నీళ్ళల్లో ఎక్కడ కాలు జారుతుందని అడుగులో అడుగు వేసుకుంటూ.. వెళ్లాల్సిన పరిస్థితులు ఉన్నాయి... ఇక ఉపాధ్యాయుల పరిస్థితి మరింత దారుణంగా ఉంది రోజు నీళ్లల నడుచుకుంటూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రక్కనే ఉన్న డ్వాక్రా మహిళ మార్టుకు రహదారిని ఏర్పాటుచేసిన పాలకులు అధికారులు కనీసం పాఠశాల విద్యార్థులు వెళ్లేందుకు ఏర్పాటు చెయ్యకపోవడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. చిన్నపాటి వర్షము పడినా స్కూల్, అంగన్వాడీ కేంద్రం చుట్టుప్రక్కల నీరు చేరి ఉండడంతో విద్యార్థులు తల్లిదండ్రులు మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పట్టణం నడిబొడ్డున ఉన్న ఈ స్కూల్ పరిస్థితి ఇలా ఉండగా పురపాలక సంఘం ఆధ్వర్యంలో నడుస్తున్న మరిన్ని పాఠశాలల పరిస్థితి వర్ణనాతీతంగా ఉంది. గతంలో కళా ప్రాంగణంగా పేరుగాంచిన ఓపెన్ థియేటర్ ప్రాంగణాన్ని పారిశుధ్య యంత్రాలను నిలుపుదల చేసి పనికిరాకుండా చేయడమేంటని పట్టణ ప్రజల నుండి విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు నాయకులు స్పందించి పట్టణానికి, ప్రజలకు ఉపయోగకరమైన సౌకర్యవంతమైన కళా ప్రాంగణంతో పాటు విద్యార్థులకు విద్యాబోధన అందిస్తున్న పాఠశాలలను మరింత మెరుగుపరిచి ఓపెన్ ధియేటర్ ప్రాంగణానికి పూర్వవైభవం తీసుకువచ్చి పారిశుధ్య యంత్రాలను తరలించి అభివృద్ధి చేయాలని పలువురు ప్రజలు కోరుతున్నారు.



# గుంటూరు జిల్లాలో రైలు కింద పడి ప్రేమ జంట ఆత్మహత్య.



పొన్నూరు అక్టోబర్ 18. జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పెదకాకాని లో శుక్రవారం రైల్వే ట్రాక్ పై ప్రేమ జంట పెదకాకానికి చెందిన మహేశ్(22), నందిగామ మండలానికి చెందిన శైలజ(20) రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నారు. ఇరు కుటుంబాలు ప్రేమ పెళ్లికి అంగీకరించలేదని వారు మనస్థాపం చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు చేబ్రోలు పోలీసులు గుర్తించారు. వీరిద్దరూ హైదరాబాద్లోని ఓ టెలిఫోన్ కంపెనీలో జాబ్ చేస్తున్నారు. కేసు నమోదు చేసి పోలీసులు మరిన్ని వివరాలు సేకరిస్తున్నారు. సమాచారం తెలుసుకున్న పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ఘటన స్థలానికి వచ్చి పరిశీలించి ఇరువురి కుటుంబాలతో మాట్లాడి సంతాపం తెలిపారు.

## వర్కింగ్ జర్నలిస్టులకు ఇంటి స్థలం ఇవ్వాలని కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన డిజెఎఫ్ జిల్లా కమిటీ....



**రామగుండం:జనం రిపోర్టర్** రామగుండం:అక్టోబర్ 18. అక్రిడేషన్తో సంబంధం లేకుండా వర్కింగ్ జర్నలిస్టులందరికి ఇండ్లు లేదా, ఇంటీ స్థలం ఇవ్వలని పెద్దపల్లి జిల్లా డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (డిజేఎఫ్) కమిటీ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షకు వినతిపత్రం అందజేశారు. డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి సబితం లక్ష్మణ్, పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు కల్లేపల్లి కుమార్ మాట్లాడుతూ, ఎటువంటి జీతభత్యాలు లేకుండా ఏక్కడ సమస్య ఉంటే అక్కడ మేమున్నామంటూ పరుగులు తీసె విలేకరులకు ప్రభుత్వం తగు గౌరవాన్ని అందించాలని, ప్రతి ఒక్క వర్కింగ్ జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలను అందించాలని వారి సేవలను ప్రభుత్వం గుర్తించాలని కోరారు.రాష్ట్రవ్యాప్తంగా డీజేఎఫ్ వర్కింగ్ జర్నలిస్టులందరికీ న్యాయం జరిగేంత వరకు ఈ కార్యక్రమాలను చేపడుతుందని, కచ్చితంగా ఇళ్ల పట్టాలను సాధించే వరకు పోరాడుతామని, డిజెఫ్ తరఫున ప్రతి ఒక్క జర్నలిస్ట్ వర్కింగ్ జర్నలిస్టుకి అన్ని రకాల ప్రతిఫలాలను పొందే వరకు పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ కార్యదర్శి సబ్బితం లక్ష్మణ్, జిల్లా అధ్యక్షులు కల్లేపల్లి కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిని ప్రసాద్, జాయింట్ సెక్రెటరీ మహంకాళి సంపత్,జిల్లా కార్యదర్శి పోతుల జాన్, వర్కింగ్ ప్రెసిడెంట్ మామిడిపల్లి శ్రీనివాస్, సమన్వయ కమిటీ చైర్మన్ తాండ్ర శ్రీనివాస్, వైస్ చైర్మన్ చాట్ల ఆశాద్రి, ప్రచార కార్యదర్శి కన్నం అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

## మస్తీపూర్ క్రాస్ రోడ్ వద్ద ముళ్ళ పొదలను తొలగించిన ఎస్సై

**అమరచింత వనపర్తి జిల్లా అక్టోబర్ 18 జనం రిపోర్టర్** అమరచింత నుండి గద్వాల్ వెళ్లే రహదారి (మస్తీపూర్ క్రాస్ రోడ్ వద్ద) ముళ్ళ పొదలు పెరిగి ప్రయాణికులకు ఇబ్బందిగా మారింది. గద్వాల్ నుండి ఆత్మకూరు అమరచింత వెళ్లే ప్రయాణికులకు ఎదురుగా వచ్చే వాహనాలు కనపడకపోవడంతో ప్రమాదాలు జరిగే పరిస్థితులు ఏర్పడ్డాయి. దీంతో అమరశింత ఎస్ఐ సురేష్ శుక్రవారం సాయంత్రం జెసిబితో సహాయంతో ముళ్లపొదలను తొలగించారు. ప్రయాణికుల సౌకర్యార్థం ఎస్సై చొరవ తీసుకొని తొలగించడంతో పట్టణ ప్రజలు ప్రయాణికులు ఎస్సై సురేష్ ను అభినందించారు.



## ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పుట్టినరోజు పురస్కరించుకుని ఉచిత కంటి వైద్య శిబిరం



**కాకినాడ జిల్లా, జగ్గంపేట, జనం రిపోర్టర్,అక్టోబర్ 18:** జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ పుట్టినరోజు పురస్కరించుకుని నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. గొల్లల గుంట జడ్పీ హైస్కూల్ నందు కాకినాడ కిరణ్ కంటి ఆసుపత్రి వారిచే ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ సతీమణి లక్ష్మీదేవి హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవ అవయవాల్లో అతి ముఖ్యమైనది కన్ను అని కన్ను పరీక్షలు చేయించుకుని కంటిని జాగ్రత్తగా కాపాడుకోవాలని ఈరోజు మన ప్రియతమ నాయకులు జ్యోతుల నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా కాకినాడ కిరణ్ కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని దీనిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఉచిత ఆపరేషన్ కూడా నిర్వహించి ఉచితంగా కాకినాడ తీసుకెళ్లడం అక్కడ భోజన సదుపాయం కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ బస్వా చినబాబు గొల్లలకుంట గ్రామ కుటమి నాయకులు పాల్గొన్నారు.

## టిజిఎన్ కేబుల్ ఛానల్ రిపోర్టర్ పై కొంపల్లి మున్సిపల్ బిఆర్ ఎస్ పార్టీ 12 వార్డు కౌన్సిలర్ భర్త ప్రవీణ్ బెదిరింపులు

- అక్రమ కట్టడాలపై ఎలాంటి వార్తలు పెట్టొద్దు
- కమిషనర్ ని ఏ విషయంలో కలవొద్దు, కలిస్తే చంపేస్తా
- నా ఏరియాలో ఎలాంటి వాటిపై వార్తలు రావొద్దు
- నేను 99 శాతం మంచోడిని కాదు : బిఆర్ ఎస్ 12 వార్డు కౌన్సిలర్ శిరీష భర్త ప్రవీణ్




**కుత్బుల్లాపూర్,18 అక్టోబర్( జనం న్యూస్ ప్రతినిధి)** కత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పెట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధి కొంపల్లి మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీకి చెందిన 12 వార్డు కౌన్సిలర్ శిరీష భర్త ప్రవీణ్ టిజిఎన్ కేబుల్ ఛానల్ సంస్థలో రిపోర్టర్ గా పని చేస్తున్న ప్రవీణ్ రాజు అనే రిపోర్టర్ ను చంపేస్తానని బెదిరించాడు. దీంతో టి డబ్ల్యు జె ఎఫ్ యూనియన్ సభ్యులతో కలిసి బిఆర్ఎస్ పార్టీ కి చెందిన కౌన్సిలర్ భర్త ప్రవీణ్ పై పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్లో ఎస్ ఎచ్ ఓ విజయవర్ధన్, ఎస్సై ప్రవీణ్ లకు ఫిర్యాదు పత్రాన్ని సమర్పించి, రిపోర్టర్ పై బెదిరింపులకు పాల్పడ్డ కౌన్సిలర్ భర్త ప్రవీణ్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను కోరారు. వివరాల్లోకి వెళితే నార్త్ ఎంసీ ఎల్ సర్వే నెంబర్ 105/%ఖీ% లో ఎలాంటి పర్మిషన్ లేకుండా ఏ. శ్రీనివాస్ అనే బిల్డర్ నిర్మిస్తున్న బిల్డింగ్ పై చర్యలు తీసుకోవాలని కొంపల్లి మున్సిపల్ కమిషనర్ ను కోరగా నోటీస్ ఇస్తామని చెప్పారు. 4 రోజుల తరువాత నోటీసులు ఇచ్చారా అని అడగగా టిపివో తో మాట్లాడి ఇస్తామని చెప్పారు. ఆ మరుసటి రోజు 12 వ వార్డులో జరుగుతున్న అక్రమ కట్టడంపై స్థానిక కౌన్సిలర్ శిరీష భర్త ప్రవీణ్ రిపోర్టర్ ప్రవీణ్ రాజు కి కాల్ చేసి నువ్వు ఎలాంటి కంప్లైంట్ ఇవ్వొద్దు, కమిషనర్ ని కూడా కలవొద్దు నన్ను ఒకసారి కలవాలని ఫోన్ లో చెప్పాడు. ఆ క్రమంలో తేదీ 17/10/2024 గురువారం సాయంత్రం 7:30 నిమిషాలకు రిపోర్టర్ ప్రవీణ్ రాజుకు ఫోన్ చేసి నార్త్ ఎంసిఎల్ లోని తన గెస్ట్ హౌస్ కి రమ్మని పిలిచి బిఆర్ ఎస్ పార్టీకి చెందిన 12 వ వార్డు కౌన్సిలర్ శిరీష భర్త ప్రవీణ్ తన స్నేహితులతో మందు తాగుతూ గతంలో కుక్క పిల్లవాడిని కరిచిన సంఘటనలో కొందరు కొంపల్లి కమిషనర్ పై పీఎస్ లో ఫిర్యాదు చేస్తే నువ్వు ఎలా వార్త రాస్తావు, అక్రమంగా నిర్మిస్తున్న శ్రీనివాస్ కు సంబందించిన బిల్డింగ్ విషయంలో తయారు చేసిన నోటీసును ఎందుకు ఇంకా ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారో బదులు ఇవ్వాలని కమిషనర్ ని కలుస్తున్నావంటా, కమిషనర్ ఫోన్ చేసి ప్రవీణ్ అనే రిపోర్టర్ తో మాట్లాడమని చెపితే నిన్ను ఇక్కడికి పిలిపించాను, ఇంకో సారి నా ఏరియాలో ఏం జరిగినా వార్తలు రాయొద్దు, నీ పేరు నాకు వినిపియ్యొద్దు, వినిపిస్తే నేను 99 శాతం మంచోడిని కాదు. నెను తలుచుకుంటే ఇక్కడ నుంచి భయటికిపోలేవు. నిన్ను లేకుండా చంపేస్తానని భయభ్రాంతులకు గురి చేసి బెదిరింపులకు పాల్పడ్డాడు. అతనితో పాటు అతని స్నేహితులు మరో ముగ్గురు కూడా గంట సేపు ఇబ్బందులకు గురి చేశారు. బిఆర్ ఎస్ పార్టీకి చెందిన 12వ వార్డు కౌన్సిలర్ శిరీష భర్త ప్రవీణ్, అతని స్నేహితులు అదే విధంగా కొంపల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీహరి తో తనకు ప్రాణహాని ఉందని, తనను వారి భారీ నుంచి పొలిసు అధికారులు కాపాడాలని కోరుతూ పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అదే విధంగా స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ స్పందించి రిపోర్టర్ పై జరిగిన బెదిరింపుపై స్పందించి కౌన్సిలర్ భర్తపై చర్యలు తీసుకోవాలని బాధిత రిపోర్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యు ఏజ్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్, టిడబ్ల్యు జె ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి శంకర్ ఎం, సంజీవ్, గోవింద్ రావ్ పలువురు రిపోర్టర్ లు పాల్గొన్నారు


## ఈనెల 21వ తేదీ బాపట్ల వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షుడిగా మాజీ మంత్రి మెరుగు నాగార్జున ప్రమాణ స్వీకారం




**రేపల్లె అక్టోబర్ 18 జనం రిపోర్టర్** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు గౌ" శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు బాపట్ల జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా నియమితులు అయిన గౌ" మాజీ మంత్రివర్యులు మేరుగ నాగార్జున ఈనెల 21వ తారీఖున అనగా సోమవారం నాడు ఉదయం 10:00 గంటలకు బాపట్ల పట్టణంలోని ఎం ఎన్ ఆర్ కళ్యాణమండపంలో ప్రమాణ స్వీకారం చేయబోతున్నారు కావున బాపట్ల జిల్లా అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరిస్తున్న శుభ తరుణంలో రేపల్లె నియోజకవర్గానికి చెందిన ప్రతి ఒక్క వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు జగన్మోహన్ రెడ్డి అభిమానులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరుచున్నాము. అని ఈవూరు గణేష్ రేపల్లె నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తెలియజేశారు

## పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న వైసీపీ ఇంచార్జి దద్దాల

**(కనిగిరి అక్టోబర్ 18 జనంరిపోర్టర్ )** కనిగిరి నియోజకవర్గం వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ శుక్రవారం పలు వివాహవేడుకల్లో పాల్గొన్నారు .కనిగిరి పట్టణ వైసిపి మహిళ నాయకురాలు నాగమణి తమ్ముడు, మన్నేపల్లి గురవయ్య, ఎలిసెమ్మల కుమారుడు మన్నేపల్లి యేసు రత్నం మరియు లక్ష్మీదేవి ల వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం కంటు గురయ్య, రోశమ్మల కుమారుడు హరిప్రసాద్,నదిని వివాహవేడుకల్లో పాల్గొని వారికీ వివాహ శుభాకాంక్షలు తెలిపారు.నూతన వధూవరులను ఆశీర్వదించిన వారిలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, కనిగిరి జడ్పిటిసి కస్తూరి రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు చింతం శీను,వార్డు కౌన్సిలర్ శ్రీరామ్ సతీష్,అరుణోదర్, నాగిరెడ్డిపల్లి సర్పంచ్ స్వర్ణ ఏడుకొండలు రెడ్డి, వైసీపీ నాయకుల గొబ్బెళ్ల శీను,రాజశేఖర్ రెడ్డి,చిన్ని గారి కొండలు, తదితరులుఉన్నారు



## తెలంగాణలో పెరగనున్న మద్యం ధరలు..!!

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 18 (జనం రిపోర్టర్)** మద్యం ధరలను పెంచాలని కోరుతున్న బ్రూవరీలు మద్యం ధరలు 15 శాతం వరకు పెరిగే అవకాశం మద్యంపై రూ.20 నుంచి రూ.150 వరకు పెరిగే అవకాశం మద్యం ధరల పెంపునకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమైనట్లుగా మీడియాలో కథనాలు వస్తున్నాయి. మద్యం ధరలు పెంచాలని బ్రూవరీలు... ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. ప్రభుత్వం కూడా అందుకు సిద్ధంగా ఉందని తెలుస్తోంది. అదే జరిగితే ధరలు 15 శాతం వరకు పెరిగే అవకాశం కనిపిస్తోంది. సాధారణంగా ప్రభుత్వం ధరలను ప్రతి రెండేళ్లకోసారి పెంచుతుంది. వివిధ రకాల మద్యంపై రూ.20 నుంచి రూ.150 వరకు పెంచాలని బ్రూవరీలు ప్రభుత్వాన్ని కోరాయి. తెలంగాణలోని 6 బ్రూవరీల్లో ప్రతి సంవత్సరం 88 కోట్ల లీటర్ల బీరు ఉత్పత్తి అవుతోంది. ప్రతి సంవత్సరం దసరా పండుగ సమయంలో మద్యం అమ్మకాలు భారీగా పెరుగుతాయి. ఈసారి పది రోజుల వ్యవధిలో రూ.1,100 కోట్లకు పైగా మద్యాన్ని తెలంగాణ మందుబాబులు తాగేశారు. మద్యం అమ్మకాల్లో ఈసారి కూడా హైదరాబాద్ ముందు నిలిచింది. సెప్టెంబర్ 30 వరకు రూ.2,838 కోట్ల మద్యం అమ్మకాలు జరగగా... అక్టోబర్ నెల ప్రారంభం నుంచి 11వ తేదీ వరకు రూ రూ.1,100 కోట్ల విలువైన 10 లక్షల 44 వేల కేసుల మద్యం అమ్మకాలు జరిగాయని ఆబ్కారీ అధికారులు చెబుతున్నారు. 10 రోజుల వ్యవధిలో 17 లక్షల 59 వేల బీర్లు అమ్ముడుపోయినట్లుగా తెలుస్తోంది.

## అమరావతి గ్రౌండ్స్ లో మెగా కంటి వైద్య శిబిరం

**- కళ్లద్దాలు, చుక్కలు మందు ఉచితంగా పంపిణీ**



**(కనిగిరి అక్టోబర్ 18 జనంరిపోర్టర్ )** కనిగిరి అమరావతి గ్రౌండ్స్ లో శుక్రవారం వృద్ధులకు కంటి పరీక్షలు శంకర కంటి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ బిపిన్ చేశారు.73 మంది కొత్తగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించగా వారిలో 59 మంది కంటి ఆపరేషన్లకు ఎంపికయ్యారు.ఆపరేషన్ కు ఎంపికైన వారిలో మొదటి విడతగా 14 మంది, ఈనెల 20వ తేదీన 45 మందిని ప్రత్యేక వాహనాల్లో శంకర కంటి ఆసుపత్రికి తరలిస్తామని నిర్వాహకులు తెలిపారు. ముందుగా గత నెలలో కంటి ఆపరేషన్లు చేయించుకున్న వారికి కంటి వైద్య పరీక్షలు చేసి ఉచిత కళ్ళద్దాలు పంపిణీ, చుక్కల మందులు అందజేశారు. వలంటీర్లుగా నాగబాబు, షేక్ జంషీర్ అహ్మద్, అశోక్, రెహ్మాన్, దొరసాని, తులసి, పార్వతి, కరిముల్ల, షేక్ షరీఫ్, శంకర కంటి ఆసుపత్రి పారా మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏపీలో మధ్యాహ్న భోజనంలో మార్పులు!

**జనం న్యూస్ నార్పల,** ఏపీలో మధ్యాహ్న భోజనంలో నాణ్యత పెంచుతూ మెనూలో దీపావళి నుంచి మార్పులు చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. రెగ్యులర్ ఫుడ్తో పాటు వారంలో 5 రోజులు ఇస్తున్న గుడ్డును 3 రోజులుపాటు వేపుడు, కూర రూపంలో ఇవ్వనున్నారు. రాగి జావతోపాటు వారంలో కొన్ని రోజులు కేక్, డ్రైఫ్రూట్స్ లడ్డూను అందిస్తారు. ఓ రోజు అరటి పండు కూడా మెనూ లో చేరుస్తారు.

## ఘనంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పుట్టినరోజు వేడుకలు

**- పలువురు ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, నియోజకవర్గం నుండి వేలాది మంది అభిమానులు తరలివచ్చారు.**

**కాకినాడ జిల్లా, జగ్గంపేట, జనం రిపోర్టర్,అక్టోబర్ 18:** జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ పుట్టినరోజు వేడుకలు కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో జగ్గంపేట రావులమ్మ ఆలయం ఎదురుగా ఉన్న స్థలంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ప్రత్తిపాడు శాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభ, కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ, మాజీమంత్రి చిక్కాల రామచంద్రరావు, మాజీ ఎమ్మెల్యేలు వరుపుల సుబ్బారావు, జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్, జనసేన జిల్లా అధ్యక్షులు తుమ్మల బాబు, మాజీ ఎమ్మెల్సీలు రెడ్డి సుబ్రమణ్యం, చైతన్య రాజు, గన్ని కృష్ణ, నిమ్మకాయల రంగనాథ్, రాజా సూరిబాబు రాజు, రాజోలు మాజీ జడ్పిటిసి సాయిబాబా రాజు, జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు పాలకుర్తి శ్రీనివాసచార్యులు, సుంకర తిరుమల కుమార్, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు, జగ్గంపేట నియోజకవర్గంలోని తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు వేలాది మంది విచ్చేసి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ముందుగానే ఎమ్మెల్యే బొకేలు పూలదండలు వద్దని చెప్పడంతో పెన్నులు పుస్తకాలు మొక్కలు తీసుకుని ఎమ్మెల్యేకు పలువురు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. వచ్చిన వారందరికీ భోజనాలు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గంలోని నాలుగు మండలాల తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.




## జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి వెండి కిరీటం, వెండి దండ బహుకరించిన తుమ్మలపల్లి రమేష్



**కాకినాడ జిల్లా, జగ్గంపేట , జనం రిపోర్టర్,అక్టోబర్ 18:** ఈరోజు జగ్గంపేట నియోజకవర్గ శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ జన్మదినం సందర్భంగా జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ జనసేన పార్టీ నాయకులు,అనుచరులు, కార్యకర్తలతో కలిసి వెళ్లి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తో కేక్ కట్ చేయించారు , ఈ సందర్భంగా వెండి కిరీటం, వెండిదండ, శాలువా తో నెహ్రూ ని సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి, నిండు నూరేళ్లు అష్ట ఐశ్వర్యాలు,ఆరోగ్యంతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మేడిబోయిన శ్రీను, సూరంపాలెం బాలు,ఎల్లపు దొరబాబు,మాదారపు వీరబాబు,ఉలిసి ఐరాజు,మరిసే రామకృష్ణ,గంధం ప్రభాకర్, కుంచే కోటి,కర్ణాకుల సూరిబాబు,కాయల మణికంఠ, పాలెం బాబీ, గోకేడ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నాలుగు గ్రామాల్లో 60 లక్షల రూపాయలతో సీసీ రహదారులకు శంకుస్థాపన



**రేపల్లె అక్టోబర్ 18 జనం రిపోర్టర్** మండలంలోని నాలుగో గ్రామాలకు 60 లక్షలు ఎంజిఎన్ఆర్ ఇజిఎస్ నిధులతో సిసి రహదారుల నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని మండల పరిషత్ ఏపీవో సుబ్బరాజు ఈ ఓ పి ఆర్ డి ప్రసాద్ తెలియజేశారు శుక్రవారం వారు మాట్లాడుతూ మండలంలోని తుమ్మల పంచాయతీకి 20 లక్షలు బొందల దరువు పంచాయతీకి 10 లక్షలు సింగ్ సింగ్ పాలెం పంచాయతీకి 20 లక్షలు పోటు మీద ఒక పంచాయతీకి 10 లక్షలు మంజూరు కాగా ఆ నిధులతో సిసి రహదారులను నిర్మించడం జరుగుతుందన్నారు గ్రామాల అభివృద్ధికి అధికారులు నాయకులు సహాయ సహకారాలు అందించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో ఏఈ చక్రవర్తి పంచాయతీ కార్యదర్శి వెంకట నాగలక్ష్మి సచివాలయ సిబ్బంది టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పల్లె పండుగ కార్యక్రమంలో పాల్గొన్న

**- టిడిపి జిల్లా నాయకులు ఆలం వెంకట నరసానాయుడు...**

**జనం న్యూస్ నార్పల,** మండలం బొందలవాడ గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా టిడిపి జిల్లా నాయకులు ఆలం వెంకట నరసానాయుడు సిసి రోడ్లకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా టిడిపి జిల్లా నాయకులు ఆలం వెంకట నరసానాయుడు మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పల్లెల్లో వెలుగులు నిండాయన్నారు. వైయస్సార్సీపి ప్రభుత్వంలో గ్రామాల్లో సిసి రోడ్లు , వీధిలైట్లు , అభివృద్ధి చేసిన పాపాన పోలేదన్నారు. ఇప్పుడు తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే సర్పంచులకు పూర్తిగా బాధ్యతలు ఇస్తూ గ్రామాలకు నిధులు కేటాయించారన్నారు. వైఎస్ఆర్పి ప్రభుత్వం గ్రామాలకు కేటాయించిన నిధులు కూడా వైయస్సార్సీపీ నాయకులు పక్కదారి పట్టించి కాజేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ గంగావతి, ఎ పి ఓ ఎర్రప్ప, పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాసులు, సచివాలయం సిబ్బంది,టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# దోమ పిల్లలు లాంటి చేప పిల్లలు పంపిణీ చేస్తున్నారు

**- ఉచిత చేప పిల్లలను వాపస్ పంపిన అంతర్గాం,పాలకుర్తి, రామగుండం,మండలాల మత్స్యకారులు....**

**రామగుండం: జనం రిపోర్టర్**



రామగుండం:అక్టోబర్ 18.శుక్రవారం అంతర్గాం మండలంలో ఏర్పాటు చేసిన ఉచిత చేప పిల్లలు పంపిణీ చేయడానికి వచ్చిన డిసిఎం వ్యాన్ ను, మత్స్యకారులంతా కలిసి చేప పిల్లల సైజు చూసి చిన్న పిల్లలు ఉండటంతో వాపస్ పంపించారు. ఈ సందర్భంగా మత్స్యకారులు మాట్లాడుతూ, అసలు కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేయాలని జూన్ జూలైలో రావలసిన చేప పిల్లలు అక్టోబర్ నెల అందించడం చాలా సిగ్గుచేటు అని అన్నారు. దీనికి తోడుగా కాంట్రాక్టర్లు అలుసుగా తీసుకొని చిన్న పిల్లలు తీసుకువచ్చి మత్స్యకారులకు జీవనోపాధిని కోల్పోయేలా చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పెద్దపల్లి జిల్లా మత్స్య శాఖ చైర్మన్ కొలిపాక నర్సయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఉచిత చేపలని చెప్పి దోమ లాంటి చేప పిల్లల్ని తీసుకువచ్చి మత్స్యకారులకు పెద్ద ఎత్తున కాంట్రాక్టర్లు మోసం చేస్తూ, మత్స్యకారులకు జీవనోపాధిని కోల్పోయేలా చేస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయించిన పిల్లల సైజు 35-40 ఎం.ఎం పొడవు ఉండాల్సిన పిల్లలు 20 ఎం.ఎం కూడా ఉండట్లేదని, అలాగే సైజులో మోసం, కొలతలలో మోసం చేస్తూ కాంట్రాక్టర్లు మత్స్యకారులను పెద్ద ఎత్తున మోసం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారి జె.భాస్కర్ నాయక్,జిల్లా మత్స్య శాఖ డైరెక్టర్ లు, శ్రీకాంత్, పెద్దపల్లి సుజాత పోషం , వీరస్వామి, క్రాంతి, తాళ్ళ తిరుపతి, పి.మొండయ్య వివిధ గ్రామాల మత్స్య శాఖ అధ్యక్షులు పాల్గొన్నారు.

## మాస్టర్ ప్లాన్ తో మరింత పకడ్బందీ చర్యలు తీసుకుంటాం : వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్..!!



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 18 (జనం రిపోర్టర్)** డ్రోన్ కెమెరాల సహాయంతో చేయబోయే మాస్టర్ ప్లాన్ డిజిటల్ సర్వే భవిష్యత్తులో వికారాబాద్ మున్సిపల్ అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుందని, సమస్యలు లేని మున్సిపాలిటీగా తీర్చిదిద్దడంలో ముఖ్య భూమిక పోషిస్తుందని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ అన్నారు. ఈరోజు చైర్ పర్సన్ అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ హాల్లో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు, కో ఆప్షన్స్ సభ్యులు, మున్సిపల్ సిబ్బందికి మాస్టర్ ప్లాన్ డిజిటల్ సర్వేపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. డిజిటల్ సర్వేకు కౌన్సిలర్లు, కో ఆప్షన్స్ సభ్యులు ప్రతి ఒక్కరు సహకరించాలని, మీ సహకారమే భవిష్యత్ తరాలకు మంచి భవిష్యత్తును ఇస్తుందని అన్నారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ అమృత్ 2.0 కింద వికారాబాద్ మున్సిపాలిటీలో మొట్టమొదటిసారి డ్రోన్ కెమెరాల సహాయంతో డిజిటల్ సర్వే చేసి మాస్టర్ ప్లాన్ రూపొందించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ మాస్టర్ ప్లాన్ తో వికారాబాద్ మున్సిపల్ లో ఎక్కడ ఏమేమి ఉన్నాయో మొత్తం డిజిటలైజ్ చేయడమే కాకుండా, భవిష్యత్తు తరాలకు ఎలాంటి సమస్యలు లేని మాస్టర్ ప్లాన్ అందించడం జరుగుతుందని అన్నారు. నా ఆధ్వర్యంలో ఇంత మంచి కార్యక్రమం జరగడం చాల సంతోషంగా ఉందని అన్నారు. మీ మీ వార్డులలో సర్వే చేయడానికి వచ్చిన డిటిసిపి అధికారులకు మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, కో ఆప్షన్స్ సభ్యులు, ఇన్చార్జి కమిషనర్ రాకేష్ రెడ్డి, డిటిసిపి అధికారులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రిపోర్టర్ సుభాష్ గౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శించిన

**- ఎమ్మెల్యే కేఆర్ నాగ రాజు**

**హసన్ పర్తి మండలం అక్టోబర్ 18 జనం రిపోర్టర్** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 55వ డివిజన్ పరిధిలోని భీమారం గ్రామానికి చెందిన ఆంధ్రజ్యోతి రిపోర్టర్ %ఎ%143 హన్మకొండ జిల్లా కార్యదర్శి నాయకాపు సుభాష్ గౌడ్ ఇటీవల గుండెపోటుతో మరణించగా నేడు వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ రాష్ట్ర నాయకులు బిఆర్ లేనిన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం సదయ్య, హర్షం రాజ్ కుమార్,గడిపల్లి మధు, బొడిగా శ్రీనివాస్,కాంగ్రెస్ నాయకులు గడ్డం శివరాం ప్రసాద్, బూర సారంగపాణి, ఆకుల కుమార్, వీసం సురేందర్ రెడ్డి, పోలేపల్లి బుచ్చిరెడ్డి, రాయపురం సాంబయ్య, ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## పలు వార్డులలో పర్యటించిన మునిసిపల్ కమిషనర్ జి రఘునాథ రెడ్డి

**జనం రిపోర్టర్ - బాపట్ల :-** బాపట్ల పురపాలక సంఘము నందు ఈరోజు ఉదయం పలు వార్డులలో మునిసిపల్ కమిషనర్ జి రఘునాథ రెడ్డి పర్యటించారు.పట్టణ త్రాగు నీటి శుద్ధి కర్మాగారాన్ని పరిశీలించి దాని సామర్థ్యం మరియు శుద్ధీకరణ జరుగుతున్న తీరును సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. లోతట్టు ప్రాంతాలైన 11వ వార్డు ఇందిరానగర్ కాలనీ, 3 వ వార్డు రాజీవ్ గాంధీ కాలనీ యానాది సంఘం, 7 వ వార్డు శారదపూర్ కాలనీ, వెన్నెల కంటి నగర్ ల నందు పర్యటించి అధిక వర్షాల కారణంగా నిలిచిన వర్షపు నీటి తరలింపును దగ్గరుండి పర్యవేక్షించారు. అనంతరం ఇంజనీరింగ్ విభాగ సిబ్బంది హాజరు పట్టికను తనిఖీ చేసి పలు సూచనలు చేశారు.కమీషనర్ వారి వెంట అసిస్టెంట్ ఇంజనీర్.జి. ఉమామహేశ్వరరావు ,శానిటరీ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస రావు,సిహెచ్ కరుణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.





### నగర పాలక సంస్థ కమీషనర్ (ఎఫ్ ఎ సి ) అరుణశ్రీ ఆదేశాల తో రోడ్డుకు ఇరువైపులా ఫుట్ పాత్ పై ఉన్న ఆక్రమణలు తొలగింపు....

**రామగుండం:జనం రిపోర్టర్** రామగుండం:అక్టోబర్ 18. రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ (ఎఫ్ ఎ సి ) అరుణశ్రీ ఆదేశాల ప్రకారం ,మునిసిపల్ కార్యాలయం నుండి గోదావరి ఖని చౌరస్తా వరకు రోడ్డుకు ఇరువైపులా ఫుట్ పాత్ పై ఉన్న ఆక్రమణలను, రామగుండం నగర పాలక సంస్థ పట్టణ ప్రణాళికా విభాగం అధికారులు తొలగిస్తున్నారు. గురువారం ప్రారంభమైన ఈ ఆక్రమణల తొలగింపు కార్యక్రమం శుక్రవారం కూడా కొనసాగింది. శనివారం కూడా ఫుట్ పాత్ ఆక్రమణలను తొలగించే కార్యక్రమం కొనసాగుతుందని, పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు తెలిపారు. ప్రజలు సహకరించాలని కోరారు.




# క్వాటర్ 99 నై నై 150కి సై సై

**- కొత్త షాపులలో పాతమందు**
**- పాత రేట్లకే లిక్కర్ అమ్మకాలు**
**- అసంతృప్తి వ్యక్తం చేస్తున్న లిక్కర్ కొనుగోలు దారులు**
**- నివాసాల మధ్య బ్రాందీ షాపులు వద్దంటు నిరసనలు వ్యక్తం చేస్తున్న మహిళలు**

**(ప్రకాశం అక్టోబర్ 18 జనంరిపోర్టర్ )** కొత్త మద్యం షాపులలో నాణ్యమైన లిక్కర్ 99 రూపాయలకు ఇస్తామన్న టిడిపి ప్రభుత్వం ఈనెల 16నుండి కొత్త షాపులు ఏర్పాటు చేసింది కాని పాత ధరలు అంటే గత వైసీపీ ప్రభుత్వంలో ఉన్న ధరలకే క్వాటర్ లిక్కర్ అమ్ముతున్నారు.చీప్ క్వాటర్ లిక్కర్ బాటిల్ 150 అమ్ముతున్నారు. బ్రాండ్లు కొనాలంటే 220 దాటాల్సిందే .మరి కొత్త ప్రభుత్వం కొత్త రెట్లకు అంటే 99 రూపాయలుకు ఇస్తామన్నది కదా అని లిక్కర్ కొనుగోలు దారులు షాపు యాజమానులను ప్రశ్నిస్తే ఆ మందు ఇంకా రాలేదు అది వచ్చే సరికి వారం, పది రోజులు పట్టవచ్చునని సమాధానం చెబుతున్నారు. గత ప్రభుత్వంలో చీప్ లిక్కర్ కూడ అధిక రేట్లతో మందు కొనుగోలుచేసిన కొనుగోలు దారులు ఈ ప్రభుత్వంలో కూడ పాత రెట్లకే కొనుగోలు చెయ్యాలంటే అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.గత వైసీపీ ప్రభుత్వం అమ్మిన రేట్లకే ఈ ప్రభుత్వంకూడ అమ్ముతున్నారని దీని వల్ల ప్రయోజనం లేదని విమర్శిస్తున్నారు.అయితే కొన్ని పట్టణాలలో అక్కడ డక్కడ నివాసాలు మధ్య లిక్కర్ షాపులు ఓపెన్ చెయ్యడంతో ఆ చుట్టుప్రక్కల నివాసాలుండే మహిళలు నిరసనలు తెలుపుతున్నారు. ఇదిలా ఉండగా ప్రస్తుతం కొత్త ప్రభుత్వంలో పాత రేట్లకే లిక్కర్ అమ్ముతున్న మరి కొద్ది రోజుల్లో రేట్లు తగ్గే అవకాశాలు ఉన్నాయని సంబందించిన అధికారులు చెబుతున్నారు

# బండి వారి గూడెంలో సర్పంచ్ సెక్రెటరీ ఆధ్వర్యంలో పల్లె పండగ కార్యక్రమం



**జనం రిపోర్టర్ టి నరసాపురం** ఏలూరు జిల్లా టీ .నర్సాపురం మండలం బండి వారి గూడెం గ్రామంలో పల్లె పండగ కార్యక్రమం ఘనంగా జరుపుకున్నారు గ్రామంలోని సీతంపేట గ్రామంలో సీసీ రోడ్లకు భూమి పూజ చేశారు అనంతరం అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పోలవరం నియోజకవర్గంలో అభివృద్ధికి 20 కోట్ల రూపాయలు తో అభివృద్ధి పథంలో గత నాలుగు రోజుల నుండి పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు జరుగుతున్నాయి ఉపాధి హామీ పథకంలో భాగంగా గ్రామాల అభివృద్ధి కొరకై ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పోలవరం నియోజకవర్గం శాసనసభ్యులు చిర్రీ బాలరాజు సూచనల మేరకు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ప్రెసిడెంట్ శ్రీమతి నాళం టీరిష సెక్రటరీ శ్రీమతి నాగలక్ష్మి తెలుగుదేశం సీనియర్ నాయకులు నాళం కాశి టీ .నర్సాపురం మండలం జనసేన ప్రధాన కార్యదర్శి సాయిల వెంకటేశ్వరరావు (వెంకట్) బండి వారి గూడెం జనసేన గ్రామ కమిటీ గ్రామ కమిటీ అధ్యక్షులు పాపోలు సుబ్రహ్మణ్యం టీ నర్సాపురం మండలం బిజెపి యువ మోర్చా అధ్యక్షుడు పాపులు పూర్ణ శేఖర్ ఇతర కూటమి నాయకులు పాల్గొన్నారు

# ఎన్టిపిసి హరి హర దేవాలయంలో సుందరకాండ పారాయానం.....




రామగుండం:జనం రిపోర్టర్ రామగుండం: అక్టోబర్28. శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్నజీయర్ స్వామి, శ్రీ సంప్రదాయ సుధానిధి, భగవద్విషయ ప్రబోధక బిరుదాంచితులు" మద్వాధుల సముద్రాల వేంకటనృసింహ దేశికుల (అయోధ్య స్వామి) వారి పరిపూర్ణ మంగళాశాసనములతో నవాహ్నిక శ్రీమత్ సుందరకాండ పారాయణము, శ్రీమద్రామాయణ ప్రవచన కార్యక్రమాలు ప్రారంభమైనట్లు అఖిల భారతీయ అయ్యప్ప ధర్మ ప్రచార సభ సభ్యుడు జనగామ తిరుపతి తెలిపారు.లోక కల్యాణార్థం అఖిలాండ కోటి బ్రహాండ నాయకుడు, సర్వజగద్రక్షకుడు, జగదాభిరాముడు అయినటువంటి, "శ్రీ సీతా రామచంద్ర స్వామి" వారి అనుగ్రహం కొరకై ఎన్టిపిసి, జ్యోతినగర్ వైకుంఠాపురం లోని హరిహర దేవాలయంలో వేంచేసి ఉన్న శ్రీ అలివేలుమంగ పద్మావతి సమేత, శ్రీ వేంకటేశ్వర స్వామి" వారి శ్రీ చరణ సన్నిధిలో శ్రీమాన్ తూపురాణి శ్రీరమణి రంగాచార్యుల ప్రత్యక్ష పర్యవేక్షణలో 17 అక్టోబర్ గురువారం నుండి 27వ తేది ఆదివారం వరకు సకల అభీష్ట సిద్ధి ప్రదాయక, మోక్ష ప్రదాయక, అష్టసిద్ధులు, నవనిధులు సిద్ధిజేయగల శ్రీ సుందరకాండ పారాయణము, శ్రీమాన్ రంగాచార్య స్వామి వారిచే శ్రీమద్రామాయణ ప్రవచనముల కార్యక్రమము, వికాస తరంగని విష్ణు సహస్ర నామ సమితి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గురువారం సాయంత్రం సామూహిక శ్రీ విష్ణుసహస్ర నామ స్తోత్ర పారాయణ, విష్వక్సేన ఆరాధన, వాసుదేవ పుణ్యాహవాచనం, రక్షా బంధనం అంకురార్పణ, ఋత్విక్వరణము, కలశ స్థాపన, మంగళా శాసనము తీర్థ ప్రసాద గోష్టి జరిగాయి. శుక్రవారం నుండి పండితులు తుపురాణి రమణీ రంగాచార్యులు, తుపురాణి లక్ష్మణ చార్యులు, వానమామలై రామాచార్యులు, వామన శర్మ , రాజనరేంద్ర శర్మ, భరద్వాజ్, వంశి కృష్ణమా చార్యులు , జయేంద్ర సరస్వతి ల ఆధ్వర్యంలో నెల 27 శనివారం వరకు, సామూహిక శ్రీమత్ సుందరకాండ పారాయణము,తీర్థ ప్రసాద గోష్టి, సాయంత్రం శ్రీ విష్ణు సహస్ర నామ స్తోత్ర పారాయణ, శ్రీమద్రామాయణ ప్రవచనం ఉంటుంది అని అన్నారు. గురువారం అగ్ని ప్రతిష్ఠ, హవనము, నిత్య పూర్ణాహుతి శనివారం మహా పూర్ణాహుతి, పారాయణ సమాప్తి సాయంత్రం శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి శాంతి కళ్యాణం, ఆదివారం ఉదయం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి మహా సామ్రాజ్య పట్టాభిషేక మహోత్సవం, ఋత్విగ్ సన్మానము, మహాదాశీర్వచనము, తీర్థ ప్రసాద గోష్టి ఉంటాయి అని తెలిపారు. భగవత్బంధువులు అందరూ సకాలంలో విచ్చేసి శ్రీ సీతారామచంద్ర స్వామి పరిపూర్ణ కృప కటాక్షములను పొందగలరు అని విజ్ఞప్తి చేసారు.

# నాయకుడిని సేవకుడిగా గుర్తించిన గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్శిటీ..!!

**- ప్రజా సేవకు పట్టం కడుతూ డాక్టరెట్ ప్రధానం చేయనున్న జిహెచ్ పియూనేడు పాండిచ్చేరి లో..!!**

**- డాక్టరెట్ అందుకొనున్న పీసీసీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ళ రఘువీర్ రెడ్డి..!!**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 18 (జనం రిపోర్టర్)** వ్యాపారాన్ని వృత్తిగా చేసుకొని ఆర్థికంగా ఎదిగిన వారు సమాజంలో కోకొల్లలు, కానీ సంపాదనలో ఎంతో కొంత తిరిగి ఇచ్చేవారు చాలా అరుదు, రెండో కోవకే చెందుతారు పట్లోళ్ళ రఘువీర్ రెడ్డి , వ్యాపారంలో రాణిస్తూ వచ్చిన దాంట్లో సామాజిక సేవకు, రాజకీయ సేవ చేస్తూ ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తున్నారు. రఘువీర్ అనే పేరులోనే వీరత్వం ఉంది, ఆపదలో వస్తే అదుకునే చేయి, కష్టాల్లో ఉంటే ధైర్యం పోసే గుండె, అర్ధరాత్రి అయినా, అపరాత్రి అయిన అన్నా అని పిలిస్తే నేను ఉన్న అనే నిష్కల్మషమైన మనస్సు, నిరాడంబరతకు నిలువెత్తు నిదర్శనం, మేడలో కండువా వేస్తేనే కొందరి పక్షం ఆ కండువా తీస్తే అందరి పక్షంగా అందరి మన్ననలు పొందుతూ జన హితమే తన యొక్క జీవితా పరమావధిగా ప్రజా సేవే తన ధ్యేయంగా ప్రజల బాటలో ప్రజల కొరకు నిర్విరామ కృషి చేస్తున్న సేవా తత్పరుడు, నిత్య చైతన్య దీప్తి పనిలో అగ్రస్థానం...! నడవడికలోహుందాతనం..!మాటల్లో మాధుర్యం...! చేతలో చిరస్మరనియం...! ఎంతఎదిగిన ఒదిగిఉండేవిధానం...! చిరునవ్వుతో పలకరించే గొప్పగుణం...! కల్మషం లేని నవ్వు...! స్వార్థం లేని మనసు...! కలిగిన మా అన్న పట్లోళ్ళ రఘువీర్ రెడ్డి డాక్టరేట్ అందుకుంటున్న



# శామ్‌సంగ్ కార్మికుల విజయం

న్యూఢిల్లీ: చెన్నైలో శామ్‌సంగ్ కార్మికుల పోరాటం.. చారిత్రాత్మక విజయాన్ని సాధించింది. కార్మికుల డిమాండ్లను ప్రభుత్వం అంగీకరించింది. చారిత్రాత్మక విజయం సాధించినందుకు శామ్‌సంగ్ కార్మికులకు సిఐటియు అభినందనలు తెలిపింది. కార్మికవర్గ పోరాటాల సమకాలీన చరిత్రలో శామ్‌సంగ్ ఇండియా కార్మికులు పోరాటం దుష్ట పాలనకు వ్యతిరేకంగా జరిగిన గొప్ప ప్రత్యక్ష కార్మికవర్గ చర్య అని సిఐటియు పేర్కొంది. వేతనాలు పెంచాలని, యూనియన్‌ను గుర్తించాలని డిమాండ్ చేస్తూ కార్మికులు సెప్టెంబరు 11న సమ్మె ప్రారంభించారు. ఈ సమ్మెకు సిఐటియు మద్దతుగా నిలిచింది. అలాగే సిపిఎంతో సహా ఇతర వామపక్షలు సమ్మెకు మద్దతుగా రాష్ట్ర వ్యాప్తంగా



ఆందోళనలు చేపట్టాయి. తమిళనాడులోని కాంచీపురం జిల్లా శ్రీపెరంబుదూర్ ప్లాంట్‌లో శామ్‌సంగ్ కార్మికులు 37 రోజులపాటు సాగిన వీరోచిత పోరాటం ప్రభుత్వంతో చర్చల తరువాత విజయవంతమైంది. బుధవారం జరిగిన యూనియన్ జనరల్ బాడీ సమావేశంలో సమ్మెను విరమించాలని నిర్ణయించారు. కార్మికులందరూ గురువారం (అక్టోబరు 17) విధుల్లో చేరాలని పేర్కొన్నారు. శామ్‌సంగ్ ఇండియా వర్కర్స్ యూనియన్‌గా ఏర్పడిన ఈ మొత్తం ఐదు నెలల కాలంలో వేతనం కోల్పోవడమే కాకుండా యాజమాన్య బెదిరింపులు, పోలీసుల అరెస్టులు, చిత్రహింసలను విరోచితంగా, ధైర్యంగా ఎదుర్కొన్న ఉద్యోగులందరికీ సిఐటియు విప్లవాత్మక శుభాకాంక్షలు తెలిపింది. చెన్నైలోని శ్రీపెరంబుదూర్‌కు చెందిన శామ్‌సంగ్ వర్కర్స్ చెరగని అధ్యాయాన్ని సృష్టించారని, దేశ శ్రామికవర్గ ఉద్యమం అద్భుతమైన చరిత్రకు నాంది పలికారని తెలిపింది. అలాగే సిఐటియు నేతృత్వంలోని శామ్‌సంగ్ ఇండియా వర్కర్స్ యూనియన్ (ఎస్ఐడబ్ల్యుయు) కార్మికులు సాధించిన విజయానికి అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెఎస్) విప్లవాభిందనాలు తెలిపింది. ఈ విరోచిత పోరాటానికి నాయకత్వం వహించిన సిఐటియుకు ఎఐకెఎస్ అభివందనాలు తెలిపింది. ఈ మేరకు ఎఐకెఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అశోక్ ధావలే, విజూ కృష్ణన్ ప్రకటన విడుదల చేశారు.



## ఐవిఎఫ్ చికిత్స విధానానికి పూర్తి మద్దతు

ఐవిఎఫ్ చికిత్సా విధానానికి పూర్తి మద్దతు తెలుపుతున్నానని, తాను ఫాదర్ ఆఫ్ ఐవిఎఫ్ అని రిపబ్లికన్ అభ్యర్థి ట్రంప్ పేర్కొన్నారు. అమెరికా అధ్యక్ష ఎన్నికలకు సమయం దగ్గరపడుతుండటంతో అభ్యర్థులు తమ ప్రచారాన్ని మరింత వేగవంతం చేశారు. జార్జియాలోని మహిళా టౌన్ హాల్‌లో బుధవారం ట్రంప్ ఇన్ విట్రో ఫెర్టిలైజేషన్ (ఐవిఎఫ్) గురించి మాట్లాడారు. తాను ఐవిఎఫ్ చికిత్సా విధానం గురించి మాట్లాడాలనుకుంటున్నానని, తాను ఫాదర్ ఆఫ్ ఐవిఎఫ్ అని అన్నారు. తమ పార్టీ ఐవిఎఫ్‌కు పూర్తి మద్దతు తెలుపుతుందని ప్రకటించారు. డెమోక్రాట్లు ఈ చికిత్సా విధానంపై దాడి చేయడానికి యత్నించారని అన్నారు. రాష్ట్రంలో సంతానోత్పత్తి చికిత్సలపై పరిమితుల గురించి కొందరు మహిళలు ఆందోళన చెందుతున్నారని తెలుసుకున్నానని, దీంతో తాను ఐవిఎఫ్‌కి పూర్తి మద్దతు ప్రకటిస్తున్నానని అన్నారు. కొంతమంది సాంప్రదాయక రిపబ్లికన్లు ఐవిఎఫ్ విధానాన్ని వ్యతిరేకిస్తున్న సంగతి తెలిసిందే. ఈ ఏడాది ఫిబ్రవరిలో అలబామా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో ఐవిఎఫ్ ఎన్నికలలో ప్రధాన చర్చనీయాంశంగా మారింది. ఐవిఎఫ్‌పై చర్చపై ట్రంప్ ప్రచార ప్రతినిధి స్పందించారు. ట్రంప్ మహిళలు, సంతానోత్పత్తి చికిత్సల ఆవశ్యకతను సమర్థించారని, అయితే తనని తాను ఐవిఎఫ్ ఫాదర్ అని పేర్కొనడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు.

ముందస్తు ఓటింగ్ ఇప్పటికే ప్రారంభమైంది. మహిళలకు సంబంధించిన సమస్యలలో ట్రంప్, తన ప్రత్యర్థి డెమోక్రాట్ అభ్యర్థి కమలా హారిస్ కన్నా వెనుకంజలో ఉన్నట్లు ఇటీవల రాయిటర్స్, ఇప్సోస్ పోల్‌లు ప్రకటించాయి. రాబోయే ఎన్నికల్లో గెలుపును నిర్ణయించే కీలక రాష్ట్రాలలో జార్జియా కూడా ఒకటి. దీంతో మహిళా ఓట్లను రాబట్టుకునేందుకు ట్రంప్ యత్నిస్తున్నారు.

## 13వ రోజుకు చేరిన జూనియర్ డాక్టర్ల ఆమరణ నిరాహారదీక్ష




కోల్ కత్తా : పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతాలోని ఆర్‌జి కర్ మెడికల్ కాలేజీ-హాస్పిటల్‌లో ట్రైనీ మహిళా డాక్టర్‌పై అత్యాచారం చేసి హత్య చేసిన కేసులో న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ జూనియర్ డాక్టర్లు చేస్తున్న నిరాహార దీక్ష గురువారం నాటికి13వ రోజుకు చేరుకుంది. మృతి చెందిన డాక్టర్‌కు న్యాయం చేయాలని, కార్యాలయంలో భద్రత కల్పించాలని, రాష్ట్ర ఆరోగ్య శాఖ కార్యదర్శిని ఆ పదవి నుంచి తొలగించాలని జూనియర్ వైద్యులు ప్రభుత్వం ముందు డిమాండ్ చేశారు. ఇప్పటి వరకు నిరాహార దీక్ష చేస్తున్న ఆరుగురు వైద్యులు ఆరోగ్యం క్షీణించడంతో ఆస్పత్రిలో చేరారు. ప్రస్తుతం ఎనిమిది మంది వైద్యులు నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్నారు. మృతి చెందిన మహిళా డాక్టర్‌కు న్యాయం చేయాలని, రాష్ట్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి ఎన్ఎస్ నిగమ్‌ను ఆ పదవి నుంచి తొలగించాలని వైద్యులు డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని అన్ని ఆసుపత్రులు మరియు వైద్య కళాశాలలకు కేంద్రీకృత రెఫరల్ వ్యవస్థను ఏర్పాటు చేయడం, బెడ్‌ల ఖాళీ పర్యవేక్షణ వ్యవస్థను ప్రవేశపెట్టడం, %జజుఎ%, ఆన్-కాల్ రూమ్‌లు మరియు పని ప్రదేశాల్లో వాష్‌రూమ్‌ల కోసం అవసరమైన నిబంధనలను నిర్ధారించడానికి టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. దీంతో పాటు ఆసుపత్రుల్లో పోలీసు భద్రత, మహిళా పోలీసుల సంఖ్యను పెంచాలని, ఖాళీగా ఉన్న డాక్టర్లు, నర్సులు, ఆరోగ్య కార్యకర్తల పోస్టులను వేగంగా భర్తీ చేయాలని వారు కోరుతున్నారు.

## బాబా సిద్ధిఖీపై 10సార్లు హత్యాయత్నం..!

మహారాష్ట్ర ఎన్సీపీ పవార్ వర్గం నేత బాబా సిద్ధిఖీ హత్యకు నిందితులు వరుసగా 10సార్లు ప్రయత్నించారని దర్యాప్తు బృందంలోని అధికారి వెల్లడించారు. కానీ, చివరి నిమిషంలో వేర్వేరు కారణాలతో అవి వాయిదా పడినట్లు ఆయన తెలిపారు. ఈ కేసులో మరో నిందితుడు హరీశ్‌కుమార్ నిషాద్‌ను నిన్న పోలీసులు యూపీలో అదుపులోకి తీసుకొన్నారు. ఇప్పటికే గుర్మైల్ సింగ్, ధర్మరాజ్ కశ్యప్, ప్రవీణ్ లోంకర్ అనే యువకులను అరెస్టు చేసిన విషయం తెలిసిందే. సిద్ధిఖీ హత్య సమయంలో తమవద్ద మందుగుండు తగ్గకూడదని గుర్మైల్ సింగ్, ధర్మరాజ్ దాదాపు 65 తూటాలను సిద్ధం చేశారు. అక్టోబర్ 12న హత్య సమయంలో ఆరింటిని కాల్చారు. ఈ ఘటన అనంతరం అధికారులు వీరిని అరెస్టు చేసి ఆస్ట్రియాలో తయారైన తుపాకీని 28 తూటాలను స్వాధీనం చేసుకొన్నారు. హత్య జరిగిన ప్రదేశానికి కొంతదూరంలో ఓ నల్లటి బ్యాగ్‌ను అధికారులు స్వాధీనం చేసుకొన్నారు. దీనిలో తుర్కియేలో తయారైన 7.62 బోర్ పిస్తోల్, మరో 30 తూటాలు ఉన్నాయి. శివకుమార్ గౌతమ్ పేరిట ఆధార్ కార్డు కూడా దొరికింది. అతడి ఫొటోతోనే సుమిత్‌కుమార్ పేరిట మరో ఆధారం అందులో ఉంది. తొలుత బైకుపై వెళ్లి బాబా సిద్ధిఖీని కాల్చి చంపి వేగంగా తప్పించుకోవాలని నిందితులు ప్లాన్ వేశారు.



ఇందుకోసం పుణెలో తుక్కు దుకాణం నిర్వహించే నిషాద్‌కు ప్రవీణ్ నుంచి రూ. 60,000 సొమ్ము బదిలీ అయింది. సెకండ్ హ్యాండ్ బైక్‌ను కొనుగోలు చేసిన అతడు.. స్వయంగా ముంబయి తీసుకెళ్లి నిందితులకు అప్పగించాడు. కానీ, నిందితుల్లో ఇద్దరు ప్రయాణిస్తున్న బైకు రోడ్డు ప్రమాదానికి గురికావడంతో ఈ ప్లాన్‌ను పక్కన పడేశారు. చివరికి ఆటో రిక్షాలో వెళ్లి కాల్పులు జరిపి.. ఆ తర్వాత దుస్తులు మార్చుకొని పారిపోవాలని నిర్ణయించుకొన్నారు.

## కెనడా ప్రధాని ట్రూడోకు సొంత పార్టీ నేతల నుంచే నిరసన

భారత్‌తో దౌత్యసంబంధాలు దెబ్బతిన్న వేళ కెనడాలో రాజకీయాలు అనూహ్యంగా మారాయి. ప్రధాని జస్టిన్ ట్రూడోకు సొంత పార్టీలోనే నిరసన సెగ తగులుతోంది. ఆయన నేతృత్వం వహిస్తున్న 'లిబరల్ పార్టీ'కి ట్రూడో రాజీనామా చేయాలని ఆ పార్టీకి చెందిన ఓ సీనియర్ ఎంపీ బహిరంగంగా డిమాండ్ చేశారు. ప్రజలు ఇప్పటికే ఆయన్ను చాలా భరించారని పేర్కొన్నారు. కాగా.. భారత్ తో ఏర్పడిన విబేధాలపై లిబరల్ పార్టీ ఎంపీ సియాన్ కాసే మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ క్రమంలో ట్రూడో తప్పుకోవాల్సిన టైం వచ్చిందనే వాదనతో ఏకీభవిస్తున్నా అని అన్నారు. ఇదే విషయాన్ని స్పష్టంగా, గట్టిగా చెప్పదలచుకున్నానని అన్నారు. ఇకపోతే, ఇటీవల జరిగిన ఉప ఎన్నికలో ట్రూడో పార్టీకి ఎదురుదెబ్బ తగిలింది. అంతేకాకుండా, కెనడియన్లతోపాటు సొంత పార్టీలో ఆయన అసంతృప్తిని ఎదుర్కొంటున్నారు. పార్టీ నాయకత్వం నుంచి వైదొలగాలని చాలా మంది అంటున్నారు. ఈ సందర్భంగానే ఎంపీ కాసే వాదనతో మాంట్రియాల్ ఎంపీ ఆంథోనీ హౌస్‌ఫాదర్ ఏకీభవించారు. పార్టీకి ట్రూడో నేతృత్వం వహించడం లేదా వైదొలగడంపై చర్చ జరగాల్సిన అవసరం ఉందన్నారు. ఈ ఏడాది జూన్‌లో న్యూ బ్రన్స్విక్ ఎంపీ వేనె లాంగ్ కూడా ట్రూడో రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మరో ఎంపీ కెన్ మెక్‌డొనాల్డ్ కూడా ఆయన నాయకత్వాన్ని సమీక్షించాలని పేర్కొన్నట్లు తెలుస్తోంది. ఒట్టావా మాజీ ఎంపీ, ట్రూడో ప్రభుత్వంలో గతంలో మంత్రిగా పనిచేసిన కేథరిన్ మెక్‌కెన్నా కూడా పార్టీకి కొత్త నాయకత్వం కావాలని ఇటీవల పిలుపునిచ్చారు.

## ఎవరీ సురీందర్ కుమార్ చౌదరి?

శ్రీనగర్: జమ్మూ కాశ్మీర్ డిప్యూటీ సిఎంగా ఒమర్ అబ్దుల్లా సురీందర్ చౌదరిని ఎందుకు ఎంచుకున్నారు? అసలు ఈ సురీందర్ ఎవరు? అన్న సందేహాలు తలెత్తడం సహజం. వివరాల్లోకి వెళితే.. ఈయన జమ్మూలోని నౌషెరా నియోజకవర్గం నుంచి పోటీ చేసి తన సమీప ప్రత్యర్థి బిజెపికి చెందిన రవీందర్ రైనాపై 7,619 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. 2023లో ఆయన నేషనల్ కాన్ఫరెన్స్‌లో చేరారు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో పిడిపి తరపున పోటీ చేసి రైనా చేతిలో ఓడిపోయారు. ఆ తర్వాత పిడిపి నుంచి తప్పుకుని బిజెపిలో చేరారు. అయితే, ఒక్క సంవత్సరంలోనే ఆ పార్టీని వదిలి నేషనల్ కాన్ఫరెన్స్‌లో చేరారు. నేషనల్ కాన్ఫరెన్స్ ఉపాధ్యక్షుడు, ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా జమ్మూ ప్రజలకు వాయిస్ ఇవ్వాలనే ఉద్దేశంతో సురీందర్ చౌదరిని ఉప ముఖ్యమంత్రిగా ఎంచుకున్నారు. కొత్త ప్రభుత్వం అందరినీ కలుపుకుపోవాలని కోరుకుంటున్నట్లు ఒమర్ చెప్పారు. ఈ ప్రభుత్వంలో తమ గొంతు లేదని జమ్మూ ప్రజలు భావించకూడదన్నదే తన అభిమతమని అన్నారు.

## విఐపి భద్రత నుంచి ఎన్ఎస్‌జి కమాండోల ఉపసంహరణ

న్యూఢిల్లీ: విఐపిల భద్రత నుంచి ఎన్ఎస్‌జి కమాండోలను ఉపసంహరించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇక నుంచి ఈ బాధ్యతను సిఆర్‌పిఎఫ్ చేపడుతుందని ఆ ఉత్తర్వులో తెలిపింది. ఇది వచ్చే నెల నుంచి అమలులోకి వస్తుందని హెూం మంత్రిత్వశాఖ వర్గాలు తెలిపాయి. హై రిస్కు ఉన్న తొమ్మిది కేటగిరీల విఐపిల సెక్యూరిటీ బాధ్యత ఇక నుంచి సిఆర్‌పిఎఫ్ చూసుకుంటుందని ఈ వర్గాలు పేర్కొన్నాయి. పార్లమెంటు వద్ద భద్రతా విధులను కూడా సిఆర్‌పిఎఫ్ విఐపి సెక్యూరిటీ విభాగానికి ఇప్పటికే అప్పగించారు. జెడ్ ప్లస్ కేటగిరీ విఐపీల్లో తొమ్మిది మంది ఉన్నారు. ఎన్ఎస్‌జికి చెందిన బ్లాక్ క్యాట్ కమాండోల భద్రత పొందుతున్న ఈ విఐపీల్లో యుపి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్ చంద్రబాబు నాయుడు, మాజీ ఉప ప్రధాని, బిజెపి నాయకుడు ఎల్‌కె అద్వాని, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, బిఎస్పీ నేత మాయావతి, కేంద్ర షిప్పింగ్ శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్, చత్తీస్‌గఢ్ మాజీ ముఖ్యమంత్రి రమణ్ సింగ్, జమ్మూ కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి డెమొక్రాటిక్ ప్రొగ్రెసివ్ అజాద్ పార్టీ (డిపిఎపి) గులాం నబీ అజాద్, నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఫరూఖ్ అబ్దుల్లా ఉన్నారు. వీరందరి సెక్యూరిటీ బాధ్యత ఇప్పుడు సిఆర్‌పిఎఫ్ చేపడుతుంది.

## భద్రత, వాణిజ్యం, ఆరోగ్య రంగాల్లో బంధం మరింత బలోపేతం



ఇస్లామాబాద్: షాంఘై సహకార కూటమి (ఎస్‌సిఒ) అగ్ర నాయకులు బుధవారం నాడిక్కడ సమావేశమయ్యారు. భద్రత, వాణిజ్యం, ఆరోగ్యంతో సహా అన్ని రంగాల్లో సహకారాన్ని మెరుగుపరచుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజలకు ప్రజలకు మధ్య సంబంధాలు పెంపొందించుకోవాలని, వాతావరణ మార్పుల ప్రభావాలను తగ్గించాలన్న దృఢ నిశ్చయాన్ని వారు పునరుద్ఘాటించారు. .రాజకీయాలు, భద్రత, వాణిజ్యం, ఆర్థికం, పెట్టుబడులు, సాంస్కృతిక, మానవతా సంబంధాలు వంటి రంగాల్లో బంధాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని సభ్య దేశాల ప్రతినిధి బృందాల అధిపతులు పునరుద్ఘాటించారు. మనిషి, ప్రకృతి మధ్య సామరస్యపూర్వక సహజీవనాన్ని సాధించాలని, శాంతియుత, సురక్షితమైన సుసంపన్నమైన, పర్యావరణ పరంగా పరిశుభ్రమైన భూగోళం కోసం పాటుపడాలని ఎస్‌సిఓ పిలుపునిచ్చింది. శాంతియుత ఆఫ్ఘనిస్తాన్ కోసం పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ పిలుపునిచ్చారు. ఏ దేశంపైన హింసకు దాని భూ భాగాన్ని ఉపయోగించరాదని అన్నారు. పాకిస్తాన్‌లో హింస చెలరేగుతున్న నేపథ్యంలో షరీఫ్ వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య జరిగిన ఈ సమావేశానికి చైనా ప్రధాని లీ కియాంగ్, రష్యా ప్రధాని మిఖాయిల్ మిషుస్టీన్, భారత విదేశాంగ మంత్రి సుబ్రహ్మణ్యం జైశంకర్, కిర్గిజిస్తాన్ , బెలారస్, కజకిస్తాన్, తజికిస్తాన్, మంగోలియా ప్రధానులు హాజరయ్యారు. పటిష్టవంతమైన భద్రత కోసం పాకిస్తాన్ అదనపు పోలీసులను, దళాలను రాజధాని అంతటా మోహరించారు. సమావేశ స్థలి చుట్టూ పలు అంచెల భద్రతా వలయాలను ఏర్పాటు చేశారు. దక్షిణ సింధ్ రాష్ట్ర రాజధాని కరాచీ విమానాశ్రయం వెలుపల ఆత్మాహుతి బాంబు దాడిలో ఇద్దరు చైనీస్ ఇంజినీర్లు మరణించిన వారం రోజుల తర్వాత ఈ కూటమి సమావేశాలు ఇక్కడ జరుగుతుండడం గమనార్హం.

## నిజాయితీతో కూడిన భాగస్వామ్యం అవశ్యం

ఇస్లామాబాద్ : నిజాయితీతో కూడిన భాగస్వామ్యం ద్వా రానే సహకారాన్ని నిర్మించు కోవాలని, ఏకపక్ష ఎజెండాలకు తావివ్వరా దని భారత విదేశాంగ మంత్రి జై శంకర్ అన్నారు.. బుధవారం నాడిక్కడ జరిగిన షాంఘై సహకార కూటమి (ఎస్‌సిఓ) శిఖరాగ్ర సదస్సులో ఆయన ప్రసంగిస్తూ , చైనా చేపట్టిన బెల్ట్ అండ్ రోడ్ ఇనీషియేటివ్ (బిఆర్‌ఐ)ను ఉద్దేశించి నర్మగర్భంగా వ్యాఖ్యానించారు. సీమాంతర తీవ్రవాదం, ఉగ్రవాదం, వేర్పాటువాదాలను మూడు రుగ్మతలు గా ఆయన పేర్కొ న్నారు. ఇవి వాణిజ్యం, పర్యాటకం, ప్రజల మధ్య సంబంధాలను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయని అన్నారు. పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ బుధవారం జైశంకర్‌కు సదస్సులో స్వాగతం పలికారు. ఇరువురు నేతలు కరచాలనం చేసుకుని, కలిసి ఫోటోలు దిగారు. గత 9ఏళ్ళలో భారత విదేశాంగ మంత్రి పాకిస్తాన్‌లో పర్యటించడం ఇదే తొలిసారి. రష్యా, చైనా, బెలారస్, సెంట్రల్ ఆసియా దేశాల ప్రధానులు, ఇరాన్ ఉపాధ్యక్షుడు, జై శంకర్‌లతో సహా నేతలందరూ గ్రూప్ ఫోటోలకు పోజిచ్చారు. ఆ తర్వాత 23వ ఎస్‌సిఓ ప్రభుత్వాధినేతల ప్లీనరీ సమావేశం జరిగింది. మంగళవారం సాయంత్రం ఇస్లామాబాద్




చేరుకున్న జై శంకర్, రాత్రి పాక్ ప్రధాని ఇచ్చిన విందుకు హాజరయ్యారు. విశ్వాసం కొరవడినా లేదా సహకారం తగిన రీతిలో లేకున్నా, స్నేహ బంధం సరిగా లేకపోయినా లేక పొరుగువారితో సత్సంబంధాలు లోపించినా వాటికి కచ్చితంగా కారణాలు వుంటాయని, ఆత్మ పరిశోధన చేసుకుని వాటిని తెలుసుకోవాలని, పరిష్కరించుకోవడానికి ప్రయత్నించాలని జై శంకర్ పేర్కొన్నారు. పరస్పర గౌరవం, సార్వభౌమాధికార సమానత్వం ప్రాతిపదికన సహకారం వుండాలి. ప్రాదేశిక సమగ్రతను, సార్వభౌమత్వాన్ని గుర్తించాలి. ఇదంతా కూడా నిజాయితీ కలిగిన భాగస్వామ్యాలతో నిర్మించుకోవాల్సి వుంటుందని అన్నారు. మనకు నచ్చిన లేదా ప్రయోజనాలు కలిగించే పద్ధతులనే అనుసరిస్తామనుకుంటే పురోగతి సాధించలేమన్నారు. ముఖ్యంగా వాణిజ్యం, రవాణా విషయంలో ఇది సాధ్యం కాదన్నారు. సరిహద్దుల ఆవలి నుండి చేపట్టే కార్యకలాపాలు తీవ్రవాదం, వేర్పాటు వాదం వంటి లక్షణాలతో కూడి వుంటే వాణిజ్యం,

ఇంధన రవాణా, అనుసంధానత, ప్రజల మధ్య సంబంధాలను ప్రోత్సహించడం కష్టసాధ్యమవుతుందని స్పష్టం చేశారు.

## బీహార్‌లో కల్తీమద్యం తాగి 24 మంది మృతి

బీహార్ రాష్ట్రంలో కల్తీ మద్యం మరోసారి కలకలం సృష్టిస్తోంది. రాష్ట్రంలోని సరన్, సివాన్ జిల్లాల్లో కల్తీ మద్యం సేవించి 24 మంది ప్రాణాలు కోల్పోయారు. అత్యధికంగా సివాన్ జిల్లాలో ఏకంగా 20 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ మేరకు సివాన్ ఎస్పీ అమితేష్ కుమార్ తెలిపారు. దాదాపు 15 మంది అస్వస్థతకు గురి కాగా వారిని పాట్నాలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు చెప్పారు. మరోవైపు సరన్ జిల్లాలో కల్తీ మద్యం సేవించి నలుగురు ప్రాణాలు కోల్పోయినట్లు చాప్రా ఎస్పీ కుమార్ ఆషిశ్ తెలిపారు. ఘటనపై దర్యాప్తు చేపట్టేందుకు సిట్‌ను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. ఈమేరకు ఎనిమిది మందిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి.. అందులో ముగ్గుర్ని ఇప్పటికే అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్లు వెల్లడించారు. సీఎం నితీశ్ కుమార్ ప్రభుత్వం 2016లో మద్యం అమ్మకాలు, వినియోగంపై నిషేధం విధించిన విషయం తెలిసిందే. అయినా బ్లాక్ మార్కెట్‌లో అక్రమంగా మద్యం దందా కొనసాగుతూనే ఉన్నది. కల్తీ మద్యం తాగి ప్రజలు మరణిస్తున్న ఘటనలు చోటు చేసుకుంటూనే ఉన్నాయి. ఏటా పదుల సంఖ్యలో ప్రజలు ఈ మద్యం కారణంగా ప్రాణాలు కోల్పోతున్నారు.

# అత్తిపండ్ల రసం తాగండి.. సర్వరోగాలను నివారించుకోండి



పండ్ల జ్యూస్ తాగితే ఊబకాయం తగ్గడంతో పాటు రోగనిరోధక శక్తి కూడా మెరుగుపడుతుంది. వీటితో పాటు మలబద్ధకం, పొట్ట సమస్యలు, జీర్ణ సమస్యలు అన్నింటి నుంచి కూడా విముక్తి పొందవచ్చు. ఈ అత్తి పండ్లలో ఎక్కువగా ఫైబర్, పొటాషియం, కాల్షియం, మెగ్నీషియం వంటివి ఉంటాయి. ఇవి శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయి. తాజా అత్తి పండ్లు లేదా ఎండిన అత్తి పండ్లతో అయిన జ్యూస్ చేసి తాగవచ్చు. ఎండిన అత్తి పండ్లు అయితే రాత్రంతా నానబెట్టిన తర్వాత జ్యూస్ చేసుకోవాలి. డైలీ ఈ జ్యూస్ తాగడం వల్ల నిద్రలేమి సమస్యల నుంచి విముక్తి పొందవచ్చు. రాత్రి నిద్రపోయే ముందు అంజీర్ పండును తిన్న లేకపోయిన జ్యూస్ తాగిన నిద్ర బాగా పడుతుంది. అలాగే తలనొప్పి, మైగ్రేన్ వంటి సమస్యల నుంచి కూడా విముక్తి కలిగిస్తుంది. చాలా మంది ఈరోజుల్లో మలబద్ధకంతో ఇబ్బంది పడుతున్నారు. అలాంటి వారు రోజూ ఈ జ్యూస్ తాగడం వల్ల సమస్య తగ్గుతుంది. దీర్ఘకాలికంగా ఈ సమస్యను తగ్గించగలిగే శక్తి అత్తి పండ్లకు ఉంది.

ఆరోగ్యానికి అంజీర్ చాలా మంచిది. ఇందులోని పోషకాలు శరీర ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి. వీటిని అత్తి పండ్లు అని కూడా అంటారు. సాధారణంగా ఇవి అత్తి పండ్లు, ఎండినవి కూడా ఇందులో ఉంటాయి. వీటిని డైలీ తినడం వల్ల ఎన్నో అనారోగ్య సమస్యల నుంచి విముక్తి పొందవచ్చు. అయితే ఈ అంజీర్ పండు మార్కెట్లో దొరుకుతుంది. ఈ పండు జ్యూస్‌ని డైలీ తాగడం వల్ల సర్వ రోగాల నుంచి విముక్తి పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఈ జ్యూస్‌లో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీర ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో బాగా ఉపయోగపడతాయి. డైలీ ఒక్కసారైనా ఈ

వీటితో పాటు కిడ్నీలో రాళ్ల సమస్యలు ఉన్నవారికి కూడా ఈ పండ్లు బాగా ఉపయోగపడతాయి. ఇందులో యాంటీ యూరోలిథియాటిక్ రాళ్ల సమస్యలను తగ్గించడంలో ప్రధాన పాత్ర వహిస్తుంది. శ్వాసకోశ వ్యవస్థను మెరుగుపరచడంలో అత్తి పండ్లు బాగా ఉపయోగపడతాయి. అంజీర్ రసంలో ఫినోలిక్ యాసిడ్ ఉంటుంది. ఇది శ్వాసకోశ సమస్యల నుంచి విముక్తి కలిగించడంలో ప్రధాన పాత్ర వహిస్తుంది.

# రాత్రిపూట ఈ పండ్లు తింటున్నారా!



పండ్లు ఆరోగ్యానికి మేలు చేస్తాయనే సంగతి మనందరికీ తెలుసు. విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు, పోషకాలు పండ్లలో పుష్కలంగా ఉంటాయి. ఇవి శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తాయి. డైలీ లైఫ్‌లో పండ్లను యాడ్ చేసుకోవడం వల్ల ఎన్నో వ్యాధుల నుంచి విముక్తి పొందవచ్చు. మార్కెట్లో రకరకాల పండ్లు ఉంటాయి. డైలీ ఏదో ఒక పండును తినడం వల్ల ఆరోగ్యంగా ఉండటంతో పాటు స్కిన్ కూడా కాంతివంతంగా మెరుస్తుంది. వృద్ధాప్య ఛాయలు తొందరగా రాకుండా యంగ్ లుక్ కనిపించేటట్లు చేస్తుంది. అయితే ఈ పండ్లను సరైన సమయంలో తినడం వల్లే శరీరానికి ఫలితం ఉంటుందని నిపుణులు అంటున్నారు. ఏ పండును ఏ సమయంలో తినాలో.. అప్పుడు తింటేనే ఎలాంటి అనారోగ్య సమస్యల బారిన పడకుండా ఉంటారు. అయితే కొందరికి తెలియకుండా కొన్ని పండ్లను రాత్రిపూట తింటుంటారు. దీనివల్ల ఆ పండులోని పోషకాలు శరీరానికి అందకపోవడంతో పాటు సమస్యలను తీసుకొస్తుంది. మరి రాత్రిపూట ఏయే పండ్లు తినకూడదో ఈ స్టోరీలో తెలుసుకుందాం. సాధారణంగా పండ్లు ఏ సమయంలో అయిన తినవచ్చు. కానీ కొన్ని రకాల పండ్లను రాత్రిపూట తినకపోవడం మంచిది. ఎందుకంటే భోజనం చేసిన తర్వాత పండ్లను తీసుకుంటే రక్తంలో చక్కెర స్థాయిలు తొందరగా పెరుగుతాయి. మారుతున్న జీవనశైలితో పాటు ఇలా తిన్న తర్వాత పండ్లను తీసుకోవడం వల్ల తొందరగా మధుమేహం వచ్చే ప్రమాదం ఉంది. అయితే పండ్లను భోజనం తర్వాత తినడం వల్ల నిద్రలేమి, మూత్ర సమస్యలు పెరుగుతాయని వైద్య నిపుణులు చెబుతున్నారు.

ఎందుకంటే పండ్లలో నీటి శాతం అధికంగా ఉంటుంది. దీనివల్ల ఎక్కువసార్లు మూత్రానికి వెళ్లాల్సి వస్తుంది. కాబట్టి పండ్లను రాత్రిపూట తినడం తగ్గించడం మేలు. ఉదయం పూట పండ్లు తినడం ఆరోగ్యానికి చాలా మంచిది. అయితే రాత్రి పూట అరటి పండును తినకపోవడం మంచిది. ఎందుకంటే అరటి పండులో పోషకాలు మెండుగా ఉంటాయి. ఇవి శరీరానికి తక్షణమే శక్తిని ఇస్తాయి. కానీ జీర్ణ సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని వైద్యులు చెబుతున్నారు. వీటితో అరటి పండును రాత్రిపూట తింటే జలుబు, దగ్గు వంటి సమస్యలు కూడా వచ్చే ప్రమాదం ఉంది.

# అధికంగా మద్యం సేవిస్తే క్యాన్సర్లట!



ఈ మధ్య కాలంలో మారిన జీవనశైలి కారణంగా ఎక్కువ శాతం మంది క్యాన్సర్ బారిన పడుతున్నారు. దీని బారిన పడుతున్న వారి సంఖ్య రోజురోజుకీ పెరుగుతుంది. మన ఆహార అలవాట్లు, జీవనశైలి వల్ల ప్రమాదకరమైన క్యాన్సర్ వస్తుంది. అయితే ఈ రోజుల్లో చాలామంది అధికంగా మద్యం సేవిస్తుంటారు. మద్యం తాగడం ఆరోగ్యానికి హానికరమని తెలిసిన కూడా పట్టించుకోకుండా సేవిస్తుంటారు. అసలు పండుగలు, వీకెండ్ వచ్చిందంటే చాలు.. ఇక తాగే పనిలోనే ఉంటారు. అయితే అధికంగా మద్యం సేవిస్తే తప్పకుండా క్యాన్సర్ బారిన పడతారని అధ్యయనాలు చెబుతున్నాయి. కేవలం ఒక క్యాన్సర్ బారిన కాకుండా మొత్తం ఆరు రకాల క్యాన్సర్ల బారిన పడతారని ఇటీవల ఓ అధ్యయనంలో తేలింది. మరి ఆ ఆరు క్యాన్సర్లు ఏంటో తెలియాలంటే స్టోరీ మొత్తం చదివేయండి. తక్కువగా మద్యం తాగే వారిలో పెద్దగా క్యాన్సర్ లక్షణాలు లేవట. కానీ ఐదు శాతం కంటే ఎక్కువగా మద్యం సేవించిన వారికి తప్పకుండా ఈ ఆరు రకాల క్యాన్సర్లు వచ్చే ప్రమాదం ఉందని పరిశోధకులు తెలిపారు. అధికంగా మద్యం సేవించడం వల్ల బ్రెస్ట్ క్యాన్సర్, మెడ క్యాన్సర్, పొట్ట క్యాన్సర్, పేగు క్యాన్సర్, అన్నవాహిక క్యాన్సర్, కాలేయ క్యాన్సర్ వంటివి వస్తాయని తాజా అధ్యయనాలు తెలుపుతున్నాయి. మూడు కన్నా ఎక్కువ సార్లు రోజులో ఆల్కహాల్ తీసుకుంటే ఈ క్యాన్సర్లు వస్తాయని పరిశోధకులు హెచ్చరిస్తున్నారు. కేవలం ఈ క్యాన్సర్లు మాత్రమే కాకుండా ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ కూడా వచ్చే ప్రమాదం ఉంది. అయితే పురుషుల్లో అయితే ఎక్కువగా ప్రొస్టేట్ క్యాన్సర్ వస్తుందని నిపుణులు అంటున్నారు. దేశంలో ప్రతి ముగ్గురిలో ఇద్దరు క్యాన్సర్ వ్యాధి బారిన పడుతున్నారు. క్యాన్సర్‌తో చనిపోయే వారి సంఖ్య రోజురోజుకీ పెరుగుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. క్యాన్సర్ మద్యం వల్ల మాత్రమే కాకుండా జన్యుపరమైన కారణాలు, వంశపారంపర్యంగా కూడా వచ్చే అవకాశం ఉందని వైద్య నిపుణులు అంటున్నారు.

# హాయిగా నిద్రపోతున్నాము అనుకుంటున్నారా?



రోజూ 50 కోట్ల చర్మ కణాలు శరీరం నుంచి ఊడిపోతాయి. ఇవి డస్ట్ మైట్‌లకు మంచి విందు భోజనం. ఆ పురుగుల కారణంగా, వాటి విసర్జితాల కారణంగా అలర్జీ, ఉబ్బసం, ఎగ్జిమా వంటి సమస్యలు వస్తుంటాయి. బెడ్‌షీట్‌లు కూడా బ్యాక్టీరియాకు మంచి ఆశ్రయాలుగా ఉంటున్నాయి. 2013లో, ఫ్రాన్స్‌లోని ఇన్‌స్టిట్యూట్ పాశ్చర్ డి లిల్లే పరిశోధకులు హాస్పిటల్‌లోని పేషెంట్‌ల బెడ్‌షీట్ల మీద కూడా అధ్యయనం చేశారు. ఈ బెడ్ షీట్ లు స్టెఫిలోకాకస్ బ్యాక్టీరియాతో నిండి ఉన్నాయట. ఈ బ్యాక్టీరియా ఎక్కువగా మానవ చర్మంపై కనిపిస్తుంది. చాలా స్టెఫిలోకాకస్ జాతులు పెద్దగా హాని కలిగించేవి కాకపోయినా, ఎస్. ఆరియస్ వంటివి హానీ తలపెడతాయి. బలహీనమైన రోగనిరోధక వ్యవస్థ కలిగిన వారికి చర్మ వ్యాధులు, మొటిమలు, న్యుమోనియా వంటి సమస్యలకు కారణం అవుతాయి. బ్యాక్టీరియా అనేది ప్రజల స్కిన్ మైక్రోబయోమ్‌లో భాగంగా ఉంటుంది. ఇవి చర్మం నుంచి పడిపోతుంటాయన్నారు యూకేలోని వెస్ట్‌మినిస్టర్ విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న మైక్రోబయాలజిస్ట్ మనల్ మహమ్మద్. ఈ బ్యాక్టీరియా ప్రమాదకరం కాదట. కానీ బయటి గాయాల ద్వారా శరీరంలోకి ప్రవేశిస్తే మాత్రం తీవ్రమైన సమస్యలు వస్తాయి. రోగుల బెడ్‌షీట్‌లు, దిండు కవర్లను తరచుగా మారుస్తుంటారు. సో అక్కడే చాలా డేటా లభిస్తుంది. 2018లో, నైజీరియాలోని యూనివర్సిటీ ఆఫ్ ఇబాడాన్ శాస్త్రవేత్తలు ఉతకని హాస్పిటల్ బెడ్‌షీట్లలో మూత్ర నాళాల ఇన్‌ఫెక్షన్లు, న్యుమోనియా, డయేరియా, మెనింజైటిస్, సెప్సిస్‌లకు కారణమయ్యే ఇతర వ్యాధికారక బ్యాక్టీరియాతో పాటు ఈ. కొలిని కనుగొన్నారు. 2022లో మంకీపాక్స్‌తో ఆసుపత్రిలో చేరిన రోగుల గదుల నుంచి కూడా నమూనాలను సేకరించారట. బెడ్‌షీట్లను మార్చే క్రమంలో గాలిలోకి వైరస్ కణాలు విడుదల అవుతున్నట్లు వారు గుర్తించారు.


# మలబద్ధకానికి సూపర్ ఫుడ్!



మలబద్ధకం కొందరికి దీర్ఘకాలిక సమస్యగా ఏర్పడుతుంది. మలబద్ధకంతో బాధపడేవారికి మజ్జిగ సూపర్ ఫుడ్. మజ్జిగలో కొన్ని పదార్థాల్ని కలిపి తాగితే మరింత ప్రయోజనం. వీటిలో ఉండే ఆయుర్వేద గుణాలు పొట్ట సంబంధిత సమస్యల నుంచి ఉపశమనం పొందేలా చేస్తాయి. ఇంతకీ ఆ పదార్థాలేంటో ఇక్కడ తెలుసుకుందాం. మజ్జిగకు బదులుగా జీలకర్ర, రాక్ సాల్ట్ కలిపిన మజ్జిగను తాగండి. ఈ సూపర్ డ్రింక్ తాగితే మలబద్ధక సమస్య నుంచి రిలీఫ్ పొందవచ్చు. ఆహారంలో మన చేసే తప్పులు కారణంగా మలబద్ధకం సమస్య తలెత్తుతుంది అంటున్నారు నిపుణులు. జంక్ ఫుడ్ , ప్రాసెస్డ్ ఫుడ్ వంటి ప్యాక్ చేసిన ఆహారాన్ని ఎక్కువగా తీసుకునే వారికి ఈ సమస్య మరింత ఎక్కువ బాధ పెడుతుంది. పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు వంటి ఫైబర్ అధికంగా ఉండే ఆహారాన్ని తగినంతగా తీసుకోవాలి. కొన్ని మందుల దుష్ప్రభావాలు, తగినంత ద్రవాలు తీసుకోకపోవడం, మలవిసర్జన పోస్ట్ పోన్ చేయడం, ఆందోళన లేదా నిరాశ వంటివి కూడా మిమ్మల్ని ప్రభావితం చేస్తుంటాయి. మజ్జిగలో జీలకర్ర, రాక్ సాల్ట్, కొత్తిమీర కలిపి తగడం వల్వ మంచి జరుగుతుంది. దీని వల్ల జీర్ణవ్యవస్థ మెరుగుపడుతుంది. ఫైబర్ అధికంగా ఉండే ఆహారాలు మన ప్రేగులను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఈ సమస్యను అధిగమించడానికి, ఆహారంలో కూరగాయలు, పండ్లు, తృణధాన్యాల్ని చేర్చుకోండి. మజ్జిగలో ప్రోబయోటిక్స్ ఉంటాయి. ఇవి కడుపులో బ్యాక్టీరియా సమతుల్యతను కాపాడుతాయి. మజ్జిగ కడుపుని చల్లబరుస్తుంది. పేగుల్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయం చేస్తుంది. జీలకర్రలోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు గ్యాస్, ఎసిడిటీ నుంచి ఉపశమనం కలిగిస్తుంటాయి. ఇది జీర్ణ ఎంజైమ్‌లను క్రమబద్ధీకరిస్తుంది. జీలకర్రలో పోషకాలు మెండుగా ఉంటాయి. అంతేకాకుండా యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉంటాయి. ఇవి శరీరాన్ని ఫ్రీ రాడికల్స్ నుంచి రక్షిస్తాయి. గుండెని ఆరోగ్యంగా ఉంచుంది. జీవక్రియను వేగవంతం చేస్తుంది. మెటబాలిజం పెంపొందిస్తుంది. జీర్ణ సమస్యల్ని తొలగించడానికి జీలకర్ర బాగా సహాయపడుతుంది. కడుపు ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యల్ని తగ్గిస్తుంది. ఎసిడిటీతో బాధపడుతున్నట్లుయితే.. జీలకర్రను తీసుకోవడం మంచిదంటున్నారు ఆయుర్వేద నిపుణులు.

# వెన్నునొప్పితో ఇబ్బంది పడుతున్నారా?

గంటల తరబడి ఒకేచోట పనిచేయడం వల్ల వెన్నుపాము నొప్పి రావడం సాధారణ సమస్యగా మారింది. ఈ సమస్య ప్రతి ఒక్కరిని ఇబ్బంది పెడుతుంది. కానీ కొంతమందిలో ఇది చాలా కాలం పాటు కొనసాగుతుంది. దీనివల్ల ఏ పని చేయాలన్నా ఇబ్బందులు పడుతుంటారు. చాలా మంది వెన్నెముక నొప్పిని నిర్లక్ష్యం చేస్తుంటారు. కొన్ని సందర్భాల్లో వెన్నెముక కూడా దెబ్బతింటుంది.



దీని కారణంగా హెర్నియేటెడ్ డిస్క్, వెన్నునొప్పి, పార్శ్వగూని వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. వెన్నెముక నొప్పిని నిర్లక్ష్యం చేయకూడదని ఢిల్లీలోని ఇండియన్ స్పైనల్ ఇంజూరీస్ సెంటర్‌లో వెన్నెముక సేవల చీఫ్ డాక్టర్ వికాస్ టాండన్ అంటున్నారు. ఈ సమస్య చాలా కాలం పాటు కొనసాగితే, కీళ్లనొప్పులు, వెన్నుపాము దెబ్బతినడానికి కూడా దారితీయవచ్చు. వరల్డ్ ఫెడరేషన్ ఆఫ్ చిరోప్రాక్టిక్ ద్వారా అక్టోబర్ 16న ప్రపంచ వెన్నెముక దినోత్సవాన్ని జరుపుకుంటామని డాక్టర్ వికాస్ టాండన్ వివరించారు. ఇది 2008లో ప్రారంభమైంది. వెన్నెముకకు సంబంధించిన వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించడమే దీని ఉద్దేశం. గంటల తరబడి కూర్చొని పనిచేయడం, చెడు భంగిమ, బలహీనమైన జీవనశైలి, గాయం వెన్నెముకలో నొప్పికి కారణమవుతుందని డాక్టర్ వికాస్ వివరిస్తున్నారు. ఈ నొప్పి ప్రారంభంలో స్వల్పంగా ఉంటుంది. తరువాత క్రమంగా పెరుగుతుంది. కానీ దానిని విస్మరించకూడదు. వెన్నెముకకు సంబంధించిన ఎలాంటి సమస్య రాకుండా ఉండాలంటే మంచి భంగిమలో కూర్చోవాలి. లేవడం, కూర్చోవడం, నడిచే విధానం సరిగ్గా ఉండాలి. సరిగ్గా కూర్చోవడం మన మెదడుపై అనేక విధాలుగా సానుకూల ప్రభావాన్ని చూపుతుంది. ఇది వెన్నెముక సంబంధిత సమస్యల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. నిటారుగా కూర్చోవడం వల్ల మానసిక ఒత్తిడి తగ్గుతుంది.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY **SIRASALA SURESH KUMAR**, # /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: **APTEL/2023/86845**, E-Mail:**janamnews19@gmail.com**